కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 24, జులై 2026 | 16 పేజీలు



2లో

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి



విషాదం... వివాదాస్పదం...

పీఏ వేదింపులు... కాంగ్రెస్ నేత మృతి...?

2లో

గుండ్లపల్లిలో ఉద్రిక్తత.. పోలీసుల లాఠీచార్జ్..

పీఏ వేధింపులంటూ మృతుడి వాంగ్మూలం..!

పోలీసు పహారాలో అంత్యక్రియలు..

కరీంనగర్ బ్యూరో / మానకొండూర్, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే సముచిత గుర్తింపు లభిస్తుందని ఆశించిన ఓ కాంగ్రెస్ నేత.... అనుమానాస్పద పరిస్థితుల్లో, మనస్తాపంతో ఆత్మహత్యా యత్నం చేసుకొని, మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. పార్టీ జెండాను గుండెల్లో పెట్టుకుని, పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పని చేసిన మానకొండూరు నియోజకవర్గం లోని గన్నేరువరం మండలం గుండ్లపల్లికి గ్రామానికి చెందిన బేతెల్లి రాజేందర్ రెడ్డి (మాజీ సర్పంచ్ సమత భర్త) మృతి స్థానికంగా సంచలనం కలిగిస్తుంది...

తెలంగాణలో రోడ్డు భద్రతకు కేంద్రం పెద్దపీట

నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో బ్లాక్ స్పాట్ల నివారణకు రూ.1,023 కోట్లు

లోక్ సభలో ఎంపీ అర్వింద్ ప్రశ్నకు మంత్రి గడ్కరీ సమాధానం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్ల నివారణ, రహదారి భద్రతా చర్యలకు సంబంధించి తాను లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇచ్చిన సమాధానంలో కీలక వివరాలు వెల్లడయ్యాయని ఆయన తెలిపారు.తెలంగాణలో గత కొన్నేళ్లలో ప్రమాదాల ఆధారంగా మొత్తం 1,513 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్లు గుర్తించగా, వాటిలో 1,308 బ్లాక్ స్పాట్లకు సంబంధించిన శాశ్వత నివారణ చర్యలు పూర్తయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఎంపీ అర్వింద్ తెలిపారు.



సమీపిస్తున్న ఈ కేవైసీ గడువు

కార్డుల్లో ఉన్న వారంతా చేయించాలి

పారదర్శకత పెంపొందించేలా చర్యలు

ఈనెల 31 తుది గడువు

ప్రక్రియను వేగవంతం చేసిన డీలర్లు

పెద్దపల్లి జిల్లా బ్యూరో ప్రభాతవార్త: చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో ప్రతి ఒక్కరూ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. రేషన్ కార్డులు కలిగిన వారంతా సన్న బియ్యం తీసుకెళ్తు న్నారు. ఈ క్రమంలోనే ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరి చేందుకు పారదర్శకతను పెంపొందించేందుకు ఆహార భద్రత కార్డులకు ఈ కేవైసీ ని తప్పనిసరిగా చేయించాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయిం చింది. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా ఈ కేవైసీ ఆయా చౌక ధరల దుకాణాల డీలర్లు చేస్తున్నారు. 2లో

విషాదం... వివాదాస్పదం...

పీఏ వేదింపులు...
కాంగ్రెస్ నేత మృతి...?
గుండ్లపల్లిలో ఉద్రిక్తత.. పోలీసుల లాఠీచార్జ్..
పీఏ వేధింపులంటూ మృతుడి వాంగ్మూలం..!
పోలీసు పహారాలో అంత్యక్రియలు..

కరీంనగర్ బ్యూరో / మానకొండూర్, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే సముచిత గుర్తింపు లభిస్తుందని ఆశించిన ఓ కాంగ్రెస్ నేత.... అనుమానాస్పద పరిస్థితుల్లో,మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేసుకొని, మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. పార్టీ జెండాను గుండెల్లో పెట్టుకుని, పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పని చేసిన మానకొండూరు నియోజకవర్గంలోని గన్నేరువరం మండలం గుండ్లపల్లికి గ్రామానికి చెందిన బేతెల్లి రాజేందర్ రెడ్డి (మాజీ సర్పంచ్ సమత భర్త) మృతి స్థానికంగా సంచలనం కలిగిస్తుంది...

అసలు ఏం జరిగింది...?

కుటుంబ సభ్యుల తెలిపిన సమాచారం ప్రకారం.. ఈ నెల 14న జిల్లాలోని ఎల్ఎండీ కాలనీలోని మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) ఎదుట బేతెల్లి రాజేందర్ రెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే ఆయనను స్థానికులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే, మెరుగైన వైద్యం అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. మృత్యువుతో పోరాడిన రాజేందర్ రెడ్డి బుధవారం అర్ధరాత్రి ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు.

మృతుడి వాంగ్మూలం..!..

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అనంతరం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమయంలో రాజేందర్ రెడ్డి ఇచ్చిన మరణ వాంగ్మూలంలో పలు కీలక అంశాలు వెలుగుచూసినట్లు తెలుస్తోంది. మరణ వాంగ్మూలంలో సంచలన ఆరోపణలు చేసినట్లు సమాచారం... మానకొండూరు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు (పీఏ) తనపై అక్రమ కేసులు బనాయించారని, అట్రాసిటీ కేసుల పెట్టించి వేధించడంతోనే,ఇలా అడుగు వేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. తన గోడును నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్దామని వెళ్లినా, ఆయన అందుబాటులో లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం ముందుండి కష్టపడిన రాజేందర్ రెడ్డి పట్ల కొందరు వ్యవహరించిన తీరుపై స్థానిక కార్యకర్తల్లో చర్చ జరుగుతోంది. ఈ కుటుల గురించి పార్టీ పెద్దలు ముందే స్పందించి ఉంటే ఈ ప్రాణ నష్టం జరిగి ఉండేది కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తన భర్త మృతికి మానకొండూరు ఎమ్మెల్యే పీఏ(వ్యక్తిగత సహాయకుడు)నే ప్రధాన కారణమని మృతుడి భార్య, మాజీ సర్పంచ్ సమత నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.. పీఏ అరాచకాలపై సమగ్ర విచారణ జరిపి,కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.



గుండ్లపల్లిలో ఉద్రిక్తత పోలీసుల లాఠీచార్జ్:

రాజేందర్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం గురువారం పోలీసుల భారీ బందోబస్తు మధ్య గుండ్లపల్లి గ్రామానికి తరలించారు. ఈ సందర్భంగా మృతుని బంధువులు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్తున్న సమయంలో పీఏ మురళీధర్ రెడ్డి నివాసం వద్దకు చేరుకున్న బంధువులు ఒక్కసారిగా ఇంటిని ముట్టడించడానికి యత్నించారు. వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి గుంపును చెదరగొట్టినట్లు సమాచారం.. ఈ పరిణామాల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తుగా అప్రమత్తమయ్యారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్,అదేవిధంగా గుండ్లపల్లిలోని పీఏ మురళీధర్ రెడ్డి నివాసం దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీ నిర్వహించి, భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గొడవ, సంఘటన ఏదైనాప్పటికీ కాంగ్రెస్ నేత ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, మృతి చెందడం జిల్లాలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది... ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు చెబుతున్నారు.

సమీపిస్తున్న ఈ కేవైసీ గడువు

కార్డుల్లో పేరు ఉన్న వారంతా ఈ కేవైసీ చేయించాలి
పారదర్శకత పెంపొందించేలా చర్యలు
ఈనెల 31 తుది గడువు
ప్రక్రియను వేగవంతం చేసిన డీలర్లు

పెద్దపల్లి జిల్లా బ్యూరో ప్రభాతవార్త: చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో ప్రతి ఒక్కరూ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. రేషన్ కార్డులు కలిగిన వారంతా సన్న బియ్యం తీసుకెళ్తు న్నారు. ఈ క్రమంలోనే ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరి చేందుకు పారదర్శకతను పెంపొందించేందుకు ఆహార భద్రత కార్డులకు ఈ కేవైసీ ని తప్పనిసరిగా చేయించాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయిం చింది. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా ఈ కేవైసీ ఆయా చౌక ధరల దుకాణాల డీలర్లు చేస్తున్నారు. కార్డులు కలిగిన వారికి సమాచారం అందిస్తూ కార్డుల్లో పేర్లు ఉన్న వారంతా ఈకేవైసీ చేయించుకోవాలని కోరుతున్నారు. దీంతో కార్డులు ఉన్నవారు డీలర్ షాపులకు చేరుకొని ఈ కేవైసీ చేస్తున్నారు. రెండు రోజులుగా సర్వర్ పనిచేయకపోవడంతో డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. గడువు సమీపిస్తుండడంతో ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేయించుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వము ఈనెల 31 తుది గడువుగా నిర్ణయించింది. ఈనెల ఈ కేవైసీ చేయిస్తేనే వచ్చే నెల నుంచి సరుకులు సరఫరా అయ్యేలా జాతీయ సమాచార వ్యవస్థ సాఫ్ట్ వేర్ ను నవీకరించింది. సంవత్సరాల తరబడి రేషన్ తీసుకొని వారి విదేశాలకు వెళ్లిన వారి కార్డులను తొలగించాలని ప్రభుత్వం భావిస్తుంది. అర్హులకు మాత్రమే చౌక ధరల దుకాణాల ద్వారా అందించే సరుకులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ పోర్టబిలిటీ సౌకర్యం ద్వారా దేశంలో ఏ దుకాణం నుండైనా సరుకులను పొందవచ్చు. ఈ నేపథ్యంలోనే ఈ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ప్రభుత్వము ఆదేశించింది. లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల నుండే కాక దేశంలో ఎక్కడి నుండైనా ఈ కేవైసీని అప్డేట్ చేసుకోవచ్చు. ఎక్కడో ఉద్యోగాలు చేస్తున్న వారు ఉపాధి కోసం వెళ్ళినవారు ఈ కేవైసీ కోసం స్వగ్రామాలకు రావలసిన పనిలేదు. అక్కడినుండే చేసుకోవచ్చు. అంతేకాకుండా సమీపంలోని రేషన్ దుకాణాల నుండి రేషన్, ఆధార్ కార్డుల వివరాలతో ఈకేవైసీ అప్డేట్ చేసుకునే అవకాశం ఉంది. ఇంతకుముందు రేషన్ కార్డులో ఉన్న పేర్లలో ఒకరు వేలిముద్ర వేస్తే రేషన్ ఇచ్చేవారు. ప్రస్తుతము ఈ కేవైసీ నిమిత్తం కార్డుల్లో పేర్లు ఉన్న వారంతా చౌక ధరల దుకాణానికి వెళ్లాల్సిం దే. ఆధార్, రేషన్ కార్డులతో వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలి అని అధికారులు సూచిస్తున్నారు. ఈనెల 31 తుది గడువుగా నిర్ణయించడంతో డీలర్లు ప్రక్రియను వేగవంతం చేశారు. ఇది ఇలా ఉండగా ఈ కేవైసీ నమోదులో వేలిముద్ర పడకపోవడం 10 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ అనుసంధానం కాకపోవడం ఆధార్ లో తప్పులు ఉండడము తదితర కారణాలతో ఈ కేవైసీ చేయడంలో జాప్యం జరుగుతుంది. ఈ క్రమంలో గడువు పెంచాలని పలువురు కోరుతున్నారు. వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో సమస్యలన్నీ పరిష్కారం కావడం కష్టమవుతున్నందున గడువు పెంచాలని అంటున్నారు. ఆగస్టు 1 నుండి మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈ కేవైసీ చేయించుకొని వారు నష్టపోయే ప్రమాదం ఉన్నందున గడువు పెంచాలంటున్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మూడు మాసాల బియ్యం ఆగస్టు ఒకటి నుంచి కార్డులు కలిగిన వారికి అందజేయన్నారు. అధికారులు ఈ మేరకు ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నప్పటి నుంచి రేషన్ బియ్యం పక్కదారి పట్టటం లేదు. ప్రతి ఒక్కరూ వినియోగించుకోవడంతో సమస్యలు ఉత్పన్నం కావడం లేదు. గతంలో దొడ్డు బియ్యం సరఫరా చేసినప్పుడు ఎన్నో సమస్యలు ఏర్పడ్డాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేయడం పట్టుబడడం కేసులు నమోదు చేయటం తదితర సమస్యలు ఉత్పన్నమయ్యాయి. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నప్పటి నుంచి ఎలాంటి సమస్యలు లేవు. ఈ క్రమంలోనే ఈకేవైసీ తప్పనిసరి అయినందున కార్డులు కలిగిన వారు నష్టపోకుండా ఉండేందుకు గడువు పెంచాల్సి న అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

తెలంగాణలో
రోడ్డు భద్రతకు కేంద్రం పెద్దపీట

నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో బ్లాక్ స్పాట్ల నివారణకు రూ.1,023 కోట్లు
లోక్ సభలో ఎంపీ అర్వింద్ ప్రశ్నకు మంత్రి గడ్కరీ సమాధానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్ల నివారణ, రహదారి భద్రతా చర్యలకు సంబంధించి తాను లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇచ్చిన సమాధానంలో కీలక వివరాలు వెల్లడయ్యాయని ఆయన తెలిపారు.తెలంగాణలో గత కొన్నేళ్లలో ప్రమాదాల ఆధారంగా మొత్తం 1,513 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్లు గుర్తించగా, వాటిలో 1,308 బ్లాక్ స్పాట్లకు సంబంధించిన శాశ్వత నివారణ చర్యలు పూర్తయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఎంపీ అర్వింద్ తెలిపారు. మరో 205 బ్లాక్ స్పాట్లలో శాశ్వత నివారణ చర్యలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని చెప్పారు.నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు ప్రత్యేక ప్రాధాన్యనిజామాబాద్ జిల్లాలో మొత్తం 78 ప్రమాదకర బ్లాక్ స్పాట్లు గుర్తించగా, వాటిలో 75 ప్రాంతాల్లో నివారణ చర్యలు పూర్తయ్యాయని, మరో 3 ప్రాంతాల్లో చర్యలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, అదేవిధంగా జగిత్యాల జిల్లాలో మొత్తం 107 ప్రమాదకర బ్లాక్ స్పాట్లు గుర్తించగా, అందులో 99 ప్రాంతాల్లో నివారణ చర్యలు పూర్తయ్యాయని, మరో 8 ప్రాంతాల్లో పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఎంపీ తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ ప్రజల భద్రతకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శనమన్నారు.నిజామాబాద్ జిల్లాలో జాతీయ రహదారులపై రోడ్డు భద్రతను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తన వంతు కృషి కొనసాగుతుందని అర్వింద్ తెలిపారు.

ఎన్హెచ్63, ఎన్హెచ్61, ఎన్హెచ్44పై రోడ్డు భద్రతా పనులు

నిజామాబాద్, జగిత్యాల జిల్లాల పరిధిలోని ఎన్హెచ్63, ఎన్ హెచ్61, ఎన్హెచ్44 జాతీయ రహదారులపై వంతెనలు, బైపాస్‌లు, రోడ్డు భద్రతా చర్యలతో కూడిన అభివృద్ధి పనులు వివిధ జాతీయ రహదారి అభివృద్ధి కార్యక్రమాల కింద ప్రణాళిక, అమలు దశల్లో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని అర్వింద్ తెలిపారు.

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రోడ్డు భద్రతకు కట్టుబడి ఉన్నాం

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రహదారులు, సురక్షితమైన ప్రయాణం అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎంపీ అర్వింద్ అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేస్తామని తెలిపారు.నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో జాతీయ రహదారుల అభివృద్ధి, బ్లాక్ స్పాట్ల నివారణ, వంతెనలు, బైపాస్‌లు, ఇతర రోడ్డు భద్రతా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.1,023 కోట్లు కేటాయించిందని ఎంపీ అర్వింద్ తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా రోడ్డు భద్రతా పనులను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

– ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

సైబర్ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు
ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకోవాలి
రాష్ట్ర డీజీపీ సీ.వీ ఆనంద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సైబర్ నేరాల నియంత్రణకు జిల్లాల్లో మరింత పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు, సైబర్ మోసాలకు గురై నగదు కోల్పోయిన బాధితులకు సాధ్యమైనంత త్వరగా డబ్బు తిరిగి అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ) శ్రీ సీవీ ఆనంద్, ఐపీఎస్ ఆదేశించారు.గురువారం రాష్ట్రంలోని అన్ని పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సైబర్ నేరాల నివారణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమా లు, బాధితులకు నగదు రిఫండ్ ప్రక్రియ, కేసుల దర్యాప్తు పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, సైబర్ మోసాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచిం చారు. సైబర్ నేరాలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందిం చి, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తును వేగవంతం చేయాలని, బాధితుల నగదును సకాలంలో ఫ్రీజ్ చేసి, తిరిగి ఇప్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.అలాగే 1930 సైబర్ హెల్ప్‌లైన్ మరియు జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా అందుతున్న ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసును సమర్థవంతంగా పరిష్కరిం చేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సైబర్ నేరాల నియంత్రణలో అన్ని జిల్లాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంచడం ద్వారా మోసాలను గణనీ యంగా తగ్గించవచ్చని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసు లు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియో గిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ,అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, సైబర్ క్రైమ్,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు కృష్ణ మూర్తి, శ్రీనివాస్, మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం రవీందర్

నూతన ఎస్సీ కళాశాల బాలురు, బాలికల వసతి గృహాల ప్రారంభోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి అని పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్సీ విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహాన్ని పాత భవనం నుండి రంగంపల్లి కోర్టు సమీపంలోని ప్రైవేట్ భవనానికి మార్చడం జరిగింది. అలాగే ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం రవీందర్, పెద్దపల్లి సహాయ



సాంఘిక సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, మంథని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి వెంకటస్వామి, వసతి గృహ సంక్షేమ అధికారులు సంతోష్, శైలజ పాల్గొని వసతి గృహాలను ప్రారంభించారు. అనంతరం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం రవీందర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థులు, విద్యార్థినులు ఈ సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత విద్యలో రాణించాలని కోరారు.

ఆటోడ్రైవర్ల కుటుంబాలకు బీఆర్ఎస్ చేయూత

కేటీఆర్ జన్మదినం సందర్భంగా 42 కుటుంబాలకు రూ.4.20 లక్షల సాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:

కష్టాల్లో ఉన్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ ముందుకొచ్చిందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శీలక్షి మ్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడంతో ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గి అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. జీవనోపాధి కోల్పోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేటీఆర్ జన్మదినం



సందర్భంగా నిర్వహిస్తున్న 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా రామగుండం ప్రాంతంలో మరణించిన, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను గుర్తించి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 42 కుటుంబాలకు చెక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సేవా కార్యక్రమాల ద్వారా పేదలు, బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌశిక్ హరి, మాజీ ఎంపీపీ వ్యాల్ల అనసూయ రామిరెడ్డి, ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, కార్పొరేటర్లు కర్క సుజాత, తోకల రమేష్, శ్రీరామోజు మహేష్, నిమ్మరాజుల రవి, మహమ్మద్ జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, రవి నాయక్, బూరుగు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ ప్రపంచ రికార్డులో సెయింట్ క్లేర్ విద్యార్థులు

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ఏడాది ఏప్రిల్ 26న నిర్వహించిన అతిపెద్ద కరాటే ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని ఎన్‌టీపీసీ సెయింట్ క్లేర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గిన్నిస్ ప్రపంచ రికార్డులో చోటు సంపాదించారు. ఈ విశిష్ట విజయంతో పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అంతర్జాతీయ తైక్వాండో సంస్థ, విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం వెయ్యి రెండు వందల పన్నెండు మంది కరాటే క్రీడాకారులు ఒకేసారి కరాటే ప్రదర్శన నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డు నెలకొల్పారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో సెయింట్ క్లేర్ ఉన్నత పాఠశాలకు చెందిన సునేహ, సంయుక్త, అక్షయ్, అభిషేక్, కీర్తి, హేమలత, సుహాన్ పాల్గొని గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎ. డొమినిక్ విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ప్రతిష్ఠాత్మక విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, శిక్షకులు, నిర్వాహకులను పాఠశాల యాజమాన్యం హృదయపూర్వకంగా అభినందించింది.

జలసిరి విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

ఎంపీడీవో దివ్యదర్శనరావు

సుల్తానాబాద్‌లో అధికారుల సమావేశం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి భూగర్భ జలాలను పెంపొందించాలని ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్‌రావు సూచించారు. గురువారం మండలస్థాయి అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, పంట పొలాల్లో పంట కుంటలు, గ్రామాల్లో ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తెలంగాణ జలసిరి పోస్టర్‌ను ఆవిష్కరించి జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్యాంసుందర్, వ్యవసాయ శాఖ అధికారి పైడితల్లి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

చోరీ కేసులో నిందితుని అరెస్ట్ 24 గంటల్లో పట్టివేత

రూ.1,25,000/ నగదు స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి చోరీ కేసును కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ.1,25,000/ నగదును స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తులసీనగర్ వావిలాలపల్లికు చెందిన తోట రోహిత్ తన తల్లితో కలిసి డిమార్ట్‌కు షాపింగ్‌కు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ప్రధాన తలుపు తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి, బీరువాలో బట్టల కింద దాచిన రూ.4,80,000/ నగదును అపహరించి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని విశ్లేషించిన పోలీసులు దేవనవేణి మహేష్ అనే నిందితుడిని గుర్తించి సంఘటన జరిగిన 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి రూ.1,25,000/ నగదును స్వాధీనం చేసుకొని నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినందుకు కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి. చెరాలు, ఐడీ పార్టీ కానిస్టేబుల్ కె. ప్రశాంత్ , ఇతర పోలీసు సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ తిరుమల్ అభినందించారు.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆపై హత్యాయత్నం

నిందితుని అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లికి చెందిన ఓ వివాహితను పెళ్లి చేసుకుంటానని నమ్మించి హత్యాయత్నానికి పాల్పడిన నిందితున్ని రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన కుక్కల నవీన్ కుమార్‌తో బాధితురాలికి పూర్వ పరిచయం ఉంది. ఆ పరిచయాన్ని ఆసరాగా చేసుకుని నిందితుడు తనకు వివాహం కాలేదని బాధితురాలిని వివాహం చేసుకుంటానని నమ్మించి ఆమె తన భర్తకు విడాకులు ఇవ్వాలని ప్రేరేపించాడు. అతని మాటలు నమ్మిన బాధితురాలు తన భర్తకు దూరమైంది. అనంతరం నిందితుడు తీగలగుట్టపల్లిలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని బాధితురాలిని అక్కడ ఉంచి, వివాహం చేసుకుంటానని నమ్మిస్తూ సుమారు ఆరు సంవత్సరాల పాటు ఆమెను శారీరకంగా వాడుకున్నాడు. అనంతరం బాధితురాలు వివాహం విషయమై నిలదీయగా, నిందితుడికి ఇప్పటికే వివాహం జరిగిన విషయం తెలిసింది. తన తల్లిదండ్రులను ఒప్పించి వివాహం చేసుకుంటానని నమ్మించి బాధితురాలిని తన స్వగ్రామమైన ఆర్నకొండకు రప్పించాడు. అక్కడ నిందితుడు, అతని కుటుంబ సభ్యులతో కలిసి బాధితురాలిపై దాడి చేసి గొంతు నులిమి హత్య చేయడానికి ప్రయత్నించడమే కాకుండా, ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. వారి చెర నుంచి తప్పించుకున్న బాధితురాలు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నగునూరు గ్రామంలోని ప్రతిమ ఆసుపత్రి సమీపంలో నిందితుడు కుక్కల నవీన్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్ కు తరలించినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

స్వగ్రామానికి చేరిన గల్ఫ్ మృతదేహం

మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

ధర్మారంలో విషాదం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: గంపెడు ఆశలతో కుటుంబ పోషణ కోసం గల్ఫ్ దేశానికి వెళ్లిన ఓ యువకుడి జీవితం గుండెపోటుతో విషాదాంతమైంది. కాగా గురువారం యువకుడి మృతుడి స్వగ్రామం చేరింది. వివరాల్లోకి వెళితే.. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఆసరి వెంకటేశ్వర్లు (40) ఒమన్ రాజధాని మస్కట్‌కు ఉపాధి కోసం మూడేళ్ల క్రితం వెళ్లాడు. వీసా గడువు ముగిసినప్పటికీ అక్కడే పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో జూన్ 16న వీసా సంబంధిత కారణాలతో అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. అనంతరం జూన్ 25న ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు కన్నుమూశాడు. కాగా మృతదేహం బంధువుల ద్వారా స్వగ్రామానికి చేరడంతో భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వెంకటేశ్వర్లుకు భార్య పుష్పలత, ఇద్దరు కుమారులు మనోజ్, అజయ్ ఉన్నారు. కాగా ఆర్థికంగా చితికిపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సర్పంచ్ మిర్యాలకర్ బాలాజీ, గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రభురాయుడి కుంట పరిరక్షణకు అధికారుల చర్యలు ప్రారంభం

క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం

నీటి మార్గం పునరుద్ధరణ

హద్దుల సర్వే, ఆక్రమణలపై కఠిన

చర్యలకు హామీ

వార్త కథనం ప్రభావం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి జీవనాధారంగా ఉన్న ప్రభురాయుడి కుంట పరిరక్షణపై ఇటీవల “కబ్జా కోరల్లో ప్రభురాయుడి కుంట“ శీర్షికతో ప్రచురితమైన వార్త కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. బుధవారం భీమారం కే. వరంధన్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో కుంటను పరిశీలించి, గ్రామ ప్రజలు, రైతులు వ్యక్తం చేసిన ఆందోళనలను తెలుసుకున్నారు. పరిశీలనలో భాగంగా కుంటలో కొంత భాగం ఆక్రమణకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించిన అధికారులు, పైభాగంలోని గొర్రె (వాగు) నుంచి వర్షపు నీరు కుంటలోకి సక్రమంగా చేరేలా మూసుకుపోయిన నీటి ప్రవాహ మార్గాన్ని వెంటనే పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కుంట మత్తడిలో దెబ్బతిన్న ప్రాంతాలకు మరమ్మతులు చేపట్టి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కుంట పూర్తి విస్తీర్ణాన్ని సర్వే చేసి అధికారిక హద్దులను నిర్ధారిస్తామని, ప్రభుత్వ భూములు లేదా కుంటను ఆక్రమించినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించిన వారికి అధికారులు తగిన సూచనలు చేసి, ఇకపై ఎలాంటి అవరోధాలు సృష్టించవద్దని హెచ్చరించారు.కుంటలోకి నీరు చేరకుండా అడ్డుగా ఏర్పడిన మట్టిని జేసీబీ సహాయంతో తొలగించి, పైభాగంలోని కొండవాగు ఒర్రె నుంచి వర్షపు నీరు సాఫీగా కుంటలోకి ప్రవహించేలా మార్గాన్ని కొంత వరకు క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కే. వరంధన్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలపై ఎలాంటి ఆక్రమణలు జరిగినా ప్రజలు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమయానికి సమాచారం అందితే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, గ్రామ ప్రజలు, రైతులు, యువత, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి గ్రామ నీటి వనరుల పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. “కుంటలు, చెరువులు ఉంటేనే గ్రామాలకు తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందుతుంది. వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత“ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్, మన్నెగూడెం ఇన్‌చార్జి జీపీఓ నరేష్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్ కుమార్, ఏఈ ప్రవీణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, గ్రామ రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లకు బోనాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని రామ్ నగర్ లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగపుత్రులు ఊరపోచవ్వ, ఐదు జతల పోచవ్వ, మహాలక్ష్మి మ్మ, పోచమ్మ తల్లులకు బోనాలు సమర్పించారు. కుల సంఘ మహిళలు పెద్ద ఎత్తున బోనాలను ఎత్తుకొని ఆలయాలకు పుర వీదుల గుండా ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్, జగిత్యాల జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలోసంఘ సభ్యులు సంఘం అధ్యక్షులు మాడవేణి సురేష్, గడ్డం అశోక్, తోకల శ్రీనివాస్, దువ్వక లింగయ్య, ధోప్పల రాజం, దేశవేని ప్రశాంత్, దేశవేని రాజు, దేశవేణి శ్రీకాంత్, బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఉపాధ్యక్షురాలు మాడవేణి స్వప్న, గడ్డం ఆశమ్మ, దేశవేని కవిత, లత, లీలారాణి, వీణ, కళ, రాజేశ్వరి, లక్షి మ్మ, లత, సంఘ సభ్యులు మహిళలు యువకులు, పాల్గొన్నారు.

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

బీ.ఎల్.వో.ల ఇంటింటి ఫారాల పంపిణీని

పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

గ్రామ సభల ద్వారా లీసర్వే పనులు

వేగవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు.గురువారం కోరుట్ల పట్టణం 165 పి.ఎస్ , 15వార్డ్ లో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్దేశిత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఆర్ ఐ శ్రీనివాస్ , సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ కళాశాలలో అలరించిన గోరింటాకు వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనవని, గోరింటాకు పెట్టుకోవడం వెనుక నేపథ్యాన్ని విద్యార్థినిలకు వివరించారు. విద్యార్థినిలు, ఉపాధ్యాయిని లు గోరింటాకు పెట్టుకొని నృత్యాలు చేశారు. కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గీతన్నల చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

గౌడ్ అన్నల యాత్ర 14న సాయంత్రం మన కోరుట్ల కు చేరుతుందని ప్రతి ఒక్క గౌడ కుల బాంధవులు పాల్గొని గీతన్నల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సుధా వేణి భూమయ్య గౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా గీతన్న ల యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను మండలంలోని సంగెం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి సుదవేణి మహేష్ గౌడ్, కోరుట్ల మండల గీత కార్మిక సంఘం అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాన్ లోకల్ గౌడ్స్ అధ్యక్షులు కొండకిషన్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, ఎల్లా గౌడ్, దశ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



కంటి వెలుగుకు చేయూత

22మందికి శస్త్రచికిత్సకు ఎంపిక

మేడిపల్లి, ప్రభాతవార్త :

లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో మండలంలోని పోరుమల్ల గ్రామంలో రేకుర్తి కంటి వైద్యశాల సహకారంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీడీఓ అంజుమా ప్రారంభించగా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించారు.శిబిరంలో మొత్తం 68 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 22 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి వైద్యశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ మాడేకర్, లయన్స్ నాయకుడు చిదుర సురేష్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండేటి గంగాధర్, కార్యదర్శి అడువల జ్యోతి, పోతు గణేష్, వడ్లగట్ట శంకర్, శ్రీరాముల సుదర్శన్, సర్పంచ్ గుయ్య అంజన్న, ఉపసర్పంచ్ ప్రణయ్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు ద్యావనపెల్లి అభిలాష్, ఈర్నాల సంపత్ రాజ్‌కుమార్, దేవదాస్, కుందరపు జలంధర్, విలాస్, డాక్టర్ మురళి, రాజా రత్నాకరరావు, భూమా రెడ్డి, నారాయణ గౌడ్, అజీమ్, మహిపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నాగన్న ఆశయాల స్ఫూర్తితో పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలి

ఈ నెల 25న జరిగే నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపు...
ఎన్‌టీపీసీలో సంతాప సభ పోస్టర్ ఆవిష్కరణ..

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎన్‌టీపీసీలో సంతాప సభ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు.హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరుణోదయ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ సంతాప సభకు కవులు, కళాకారులు, కళాభిమానులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ మాట్లాడుతూ, దేశంలో సామాజిక మార్పు కోసం జీవితాంతం ప్రజల మధ్యనే ఉండి పోరాడిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్



నాగన్న అని అన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా ఉద్యమాలు, విప్లవ సాంస్కృతిక రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నాగన్న మరణం ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటని, ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడంతో పాటు ప్రజా పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కవులు, కళాకారులపై ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి, జిల్లా నాయకులు పి. స్వామి, ఓ. సుధాకర్, మండన్న, లచ్చన్న, మహేందర్, అనిల్ చిరంజీవి, స్వామి, మహిళా నాయకురాలు సంధ్య, పి. లక్ష్మి, రజిత, రాధ, లక్ష్మి, శోభ, మొండక, మంగక్క, పద్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణలో రాజీ ఉండదు

వడ్డేపల్లి కుమారస్వామి

గోదావరిఖని,ప్రభాత వార్త:

దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘమైన భారతీయ మజ్దూర్ సంఘ్ 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం సింగరేణి వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. గోదావరిఖనిలోని బీఎంఎస్ కేంద్ర కార్యాలయంతో పాటు ఓసీపీ 5 గని సహా అన్ని గనులు, విభాగాల్లో పతాకావిష్కరణ, కార్మిక సమావేశాలు, స్వీట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీఎంఎస్ పతాకాన్ని ఆవిష్కరించిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన వేతనాల సాధన, సామాజిక భద్రత కల్పించడమే బీఎంఎస్ ప్రధాన లక్ష్యమన్నారు. 1955 జూలై 23న దత్తోపంత్ ఠేంగడి స్థాపించిన బీఎంఎస్ నేడు కోట్లాది మంది కార్మికుల విశ్వాసాన్ని సంపాదించి దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఎదిగిందని తెలిపారు.ఖిదేశ్ హిత్ మే కరేంగే కామ్.. కామ్ కా లేంగే పూరా దామ్‌ఖి అనే సిద్ధాంతంతో కార్మికుల సంక్షేమంతో పాటు దేశాభివృద్ధికి బీఎంఎస్ కట్టుబడి పనిచేస్తోందన్నారు. సింగరేణిలో 12వ వేజ్ బోర్డు తక్షణ ఏర్పాటు, కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన సంక్షేమం, పెన్షనర్ల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం నిరంతరం పోరాడుతోందని చెప్పారు.వేడుకల్లో మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించి, కార్మికులకు సంఘం లక్ష్యాలు, సాధించిన విజయాలను వివరించారు. సింగరేణి అన్ని ఏరియాల్లో బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు వై. సారంగపాణి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల హరిన్, కేంద్ర కోశాధికారి సాయవేన సతీష్, ఏరియా ఉపాధ్యక్షుడు కర్రవుల మహేష్, కార్యదర్శి మేడ రామ్మూర్తి, నాయకులు ఎల్లావుల కోటయ్య, అజయ్, నాగరాజు, సంగని సాంబయ్య, వెంకటేష్, ప్రసాద్, కుమార్, కల్వల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల నిరీక్షణకు తెర

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



పదేళ్లుగా ధరణి పోర్టల్‌లో జరిగిన తప్పిదంతో తన సొంత భూమిపై హక్కు కోల్పోయి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతుకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. తారుపల్లి గ్రామానికి చెందిన రైతు మార్త రాజయ్యకు చెందిన సర్వే నంబర్ 401/ ఏ ఉన్న 1.05 ఎకరాల భూమి దాదాపు పదేళ్ల క్రితం ధరణి పోర్టల్‌లో పొరపాటున మరో రైతు పేరుపై నమోదు కావడంతో అప్పటి నుంచి తన హక్కును నిరూపించుకునేందుకు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించాడు.అయితే ఇటీవల బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ డాక్టర్ రాముడును కలిసి రైతు తన సమస్యను వివరించగా, ఆయన స్పందించి గ్రామ జీపీఓ అన్వర్ కు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని ఆదేశించారు. ఆదేశాల మేరకు భూమికి సంబంధించిన పాత రికార్డులు, రెవెన్యూ పత్రాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి నివేదిక సమర్పించారు. అనంతరం రెవెన్యూ శాఖ అధికారులు సమస్యను పరిష్కరించి, ధరణిలో నమోదైన తప్పిదాన్ని సరిచేసి రైతు మార్త రాజయ్య పేరునే భూమిని నమోదు చేసి పట్టా అందజేశారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న తన భూమి తిరిగి తన పేరుపై నమోదు కావడంతో రైతు మార్త రాజయ్య ఆనందం వ్యక్తం చేశారు. తన సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేసిన తహసీల్దార్ డాక్టర్ రాముడుకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

కేటీఆర్ 50వ ముందస్తు జన్మదిన వేడుకలు

రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ముందస్తు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ మాట్లాడుతూ, కేటీఆర్ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సమాజ సేవే కేటీఆర్ జన్మదిన వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను నిరసిస్తూ.. శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. అందు కోసమే కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించమన్నారు. ఈ పోరాటానికి మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, స్వామి, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, బింగి రాజు, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, పెంచాల శ్రీకాంత్, కంచి నాగరాజ్, దాసరి సతీష్, ఇరుగురాల స్వామి దాస్, సాయి, వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా విజయ డయాగ్నస్టిక్స్ చైర్మన్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రముఖ పారిశ్రామికవేత్త, విజయ డయాగ్నస్టిక్స్ చైర్మన్ మారుపాక రాజేందర్ జన్మదిన వేడుకలను లయన్స్ క్లబ్ మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి రాజేందర్‌కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, వైద్య రంగంలో నాణ్యమైన సేవలందిస్తూ ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలను అందిస్తున్న మారుపాక రాజేందర్ సేవలు అభినందనీయమని కొనియాడారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకైన పాత్ర పోషిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గంగాధర్, కజాంపురం రాజేందర్, పి. మల్లికార్జున్, గుండా వీరేశం, ముడతనపల్లి సారయ్య, తిలక్, చక్రవర్తి, తిరుపతి గౌడ్, విలాసాగరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొని రాజేందర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌ను పరస్పరం పంచుకొని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం ఆత్మీయత, స్నేహబంధాలకు ప్రతీకగా నిలవడంతో పాటు, హాజరైన వారంతా మారుపాక రాజేందర్ ప్రజాసేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ముగిసింది.

రేపు జగిత్యాలలో విద్యాసంస్థల బంద్

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు-కళాశాలలకు కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ ల పిలుపు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



నీట్ ప్రశ్న పత్రాల లీక్ నేపథ్యంలో శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్వహించనున్న బంద్‌కు సహకరించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య పిలుపునిచ్చారు.ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు చెట్టే భార్గవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ నాయకత్వంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చింది.ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో విద్యాసంస్థల యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులు బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టనున్న ఈ కార్యక్రమానికి ప్రతి విద్యాసంస్థ సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

అనుమానాస్పద వ్యక్తులకు లాడ్జ్ గదులు ఇవ్వొద్దు

టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశలమేరకు పట్టణ పరిధిలోని లాడ్జ్‌లను టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కరుణాకర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లాడ్జ్ నిర్వాహకులకు భద్రతా నిబంధనలు, పాటించాల్సిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ, లాడ్జ్‌లలో బసకు వచ్చే ప్రతి వ్యక్తి నుంచి తప్పనిసరిగా ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలను పరిశీలించి, వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసిన తర్వాతే గదులు కేటాయించాలని సూచించారు.గుర్తింపు వివరాలు లేని వ్యక్తులు, అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు లేదా అనుమానాస్పద ప్రవర్తన కలిగిన వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ గదులు ఇవ్వవద్దని ఆదేశించారు. అలాంటి వ్యక్తులు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాడ్జ్ ప్రాంగణంలోని ప్రవేశ ద్వారాలు, రిసెప్షన్, పార్కింగ్ ప్రదేశాలు, కారిడార్లు వంటి కీలక ప్రాంతాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్ పల్లి పట్టణంలోని 12వ వార్డు (అర్బన్ కాలనీ)లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా బోరు బావి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి గురువారం భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీటి కొరత ఏర్పడకుండా అవసరమైన చోట్ల కొత్త బోర్లు, ఇతర నీటి వసతులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి వార్డులో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బోరు బావి నిర్మాణం పూర్తయిన అనంతరం అర్బన్ కాలనీ ప్రజలకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బస్ మహేష్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ నాగేశ్వర్ రావు, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, నాయకులు ముఖీం, కోట కిరణ్, ఎల్మి రవి, మహిళలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం స్థానికులు అభివృద్ధి పనులను స్వాగతిస్తూ మున్సిపల్ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేద్దాం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెస్సార్ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డా. రాచకొండ యాదగిరి బాబు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు కొనసాగించాలని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. అనుప్ రావు, పూదరి అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి వేణు స్వరూప్ తదితరులు మాట్లాడారు. మెట్‌పల్లి పట్టణంలో సమీకృత మార్కెట్, బస్ స్టేషన్ నిర్మాణం, గురుకుల విద్యార్థుల సమస్యల పరిష్కారం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామాల అభివృద్ధిపై తీర్మానాలు ఆమోదించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, కౌన్సిలర్లు బొడ్ల వసుధ నాగేష్, దొనికేల శిరీష నవీన్, కోయల్ కార్ స్రవంతి లింగేశ్వర్, పుడుకారం కిషోర్ రెడ్డి మెట్‌పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, ఉపాధ్యక్షుడు లోలపు అనిల్, భోగ దత్తు, గుంటుగా హనుమాన్లు, కొయ్యల లక్ష్మణ్, ఐటీ సెల్ కన్వీనర్ పాసికంటి శ్రీనివాస్, సంకు ప్రసాద్, సంబోధి శ్రీధర్ చారి, వారిపెల్లి గంగాధర్, గుండు మోహన్, రాంపల్లి రఘుపతి, ప్రభాకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గోపనవేని రమేష్ యాదవ్, భీమనాద్ విజయ్, గుండెవేని శేఖర్తో పాటు బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ దినేష్ కుమార్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి పట్టణ శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ సంగణబట్ల దినేష్ కుమార్ గురువారం తొలిసారిగా సందర్శించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి. శంకరయ్యతో కలిసి గ్రంథాలయంలోని పలు విభాగాలను పరిశీలించారు. చైర్మన్ దినేష్ కుమార్ గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులతో నేరుగా మాట్లాడి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పుస్తకాల లభ్యత, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన నూతన పుస్తకాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రంథాలయ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రంథాలయాన్ని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు నూనుగొండ నరేష్, అజీమ్, బోడ్ల రమేష్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. గురువారం మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని డబ్బా గ్రామంలోని మిషన్ భగీరథ (వాటర్ గ్రిడ్) కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వాటర్ గ్రిడ్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యత, ట్యాంకుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి రంగులో స్వల్ప మార్పు కనిపించడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చైర్మన్ ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటినే సరఫరా చేయాలని సూచించారు. ఫిల్టర్ బెడ్స్, పంప్ హౌస్‌లు, మోటార్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్‌ను తగిన మోతాదులో మాత్రమే వినియోగించాలని, నీటి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, 22వ వార్డు కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, మున్సిపల్ డీఈ నాగేశ్వరరావు, భగీరథ విభాగం డీఈ, ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలి

రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్



మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పత్రాన్ని లీక్ చేసినందున ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంగా పోలీసులు వచ్చి లాటిచార్జ్ చేసినందుకు మరియు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం శాంతి భద్రతలు విఘాతం కలిగినందున హోంమంత్రి అమిత్ షా మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కార్యదర్శి అందే మారుతి బాపూజీ, మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి కంబ సురేష్ తదితరులు పాల్గొన్నారు

బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఎంపీ నిధులతో రోడ్డు వేయించాలి

మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త :



పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బస్ మహేష్ ప్రజల్లో ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు . కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లకు పని చేసేందుకు సమయం ఇవ్వాలని,అభివృద్ధిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. బిజెపి నాయకులకు నిజంగా అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే, ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక నిధులతో 11వ వార్డులో రోడ్డు నిర్మాణం చేపట్టాలని సవాల్ విసిరారు. అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలు మానుకుని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక యువకులు పాల్గొన్నారు.

చీకుపల్లి పెద గొల్లగూడెం మధ్య రహదారి పునరుద్ధరణ

ప్రభాతవార్త వాజేడు గత రెండు రోజుల క్రితం భారీ వర్షాలకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన చీకుపల్లి పెదగొల్లగూడెం మధ్యలో గండి పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఏటూరు నాగారం ఏ ఎస్పి మనన్ బట్ ప్రత్యేక శ్రద్ధతో రహదారిని మరమ్మతులు చేయించారు. దీనితో గురువారం సాయంత్రం నుండి రాకపోకలు ప్రారంభ మయ్యాయి. ఇసుక వాగు పై వంతెన పనులు జరుగుతుండడంతో తాత్కాలిక అప్రోచ్ రహదారి భారీ వర్షాలకు కొట్టుకొని పోయింది. దీనిపై ఏటూరు నాగారం ఏఎస్పి స్పందించి ప్రమాదం జరగకుండా అప్రమత్తమై బారికేడ్స్ ఏర్పాటు చేశారు. భారీ వాహనాలకు అనుమతి లేదని కేవలం ద్విచక్ర మరియు లైట్ మోటార్ వెహికల్ అని మాత్రమే అనుమతిస్తున్నట్లు తెలిసింది. తాత్కాలిక రహదారి నిర్మాణంతో మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రధాని మోదీయే నా చావుకు కారణం

ఎల్లారెడ్డిపేట, జులై 23, ప్రభాతవార్తా

జన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన పిట్ల వంశీ (24)యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. మరణానికి ముందు మృతుడు వంశీ సర్ ఫారం పై రాసిన సూసైడ్ నోట్ ఇప్పుడు స్థానికంగా సంచలనంగా మారింది. తన చావుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే కారణమంటూ సూసైడ్ నోట్ లో రాశాడు. పిట్ల వంశీ పెయింటింగ్ పని చేస్తాడు. రాత్రి కుటుంబ సభ్యులు భోజనం చేయమని కోరగా, తాను తర్వాత తింటానని చెప్పాడు. అనంతరం అర్ధరాత్రి సమయంలో ఇంటిలో ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు.తండ్రి ఆలయ్య అమాలి పని తల్లి భారతమ్మ ఇంటిలో బీడులు చేస్తారు. సర్ఖి ఫారంపై సంచలన లేఖ..... వంశీ చనిపోయే ముందు ఖిసర్ఖి ఫారం పై రాసిన లేఖ పోలీసులకు లభ్యమైంది. అందులో తన చావుకు పీఎం నరేంద్ర మోదీనే కారణమని రాసి ఉరివేసుకున్నాడు. అయితే, తన చావుకు ఇతర కుటుంబ సభ్యులు లేదా మరెవరూ కారణం కాదని, వారిని ఎలాంటి ఇబ్బంది పెట్టవద్దని అందులో స్పష్టం చేశాడు. తన అంత్యక్రియలు ఆనవాయితీ ప్రకారం జరిపించాలని కోరాడు.లేఖ చివరలో ....“ఇట్లు భారతీయుడు, థాంక్స్ ప్రభుత్వం అని రాసి ఉండటం అందరినీ



విస్మయానికి గురిచేస్తోంది. తన ఆత్మహత్యకు ప్రధాని మోదీ ఎందుకు కారణమో మాత్రం ఆ లేఖలో యువకుడు ఎక్కడా వివరించలేదు. రంగంలోకి పోలీసులు..... ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. వంశీ ఆత్మహత్యకు గల అసలు కారణాలను, లేఖలోని అంశాల వెనుక ఉన్న ఉద్దేశాన్ని ఛేదించే పనిలో పడ్డారు. వంశీ డెడ్ బాడీ తో ర్యాలీగా..గొల్లపల్లి బస్టాండు నుండి తన స్వగృహానికి డెడ్ బాడీ ..... వంశీ మృత దేహాన్ని రాచర్ల గొల్లపల్లి బస్ స్టాండ్ నుండి ఇంటి వద్ద వరకు స్నేహితులు గ్రామస్థులు ర్యాలీగా వెళ్లారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఉద్యమకారుడు అందే సుభాష్ లు పాల్గొన్నారు. పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

కాంగ్రెస్ నాయకుల శాంతియుత నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టు నిరసిస్తూ గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు గురువారము శాంతియుత నిరసన నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ అధ్యక్షతన ముందుగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహం ఎదుట శాంతియుతంగా నిరసన చేపట్టారు. కాంగ్రెస్ అగ్రనేతలు లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, న్యాయం కోసం విద్యార్థులు డిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడితే దేశ ప్రధాని మోడీ నిరంకుశంగా పోలీస్ బలగాలతో విద్యార్థులపై విచక్షణంగా లాటి చార్జి నిర్వహించి భాష్పా వాయువు ప్రయోగించారని ఆరోపించారు.



ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అరెస్టులతో కాంగ్రెస్ నాయకులను భయపెట్టలేరని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందన్నారు. బిజెపికి వ్యతిరేకంగా కరపత్రాలు ప్రదర్శించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సిరిసిల్ల వార్త



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



గంభీరావుపేట, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ 50వ జన్మదిన పురస్కరించుకొని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గురువారము దుస్తులు పంపిణీ చేశారు. కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని ఉప సర్పంచ్ లక్కీ రెడ్డి కమలాకర్ రెడ్డి సొంత ఖర్చులతో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో వార్డు సభ్యులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, గ్యార దేవరాజు, ఎగదండి స్వామి, పిట్ల శ్రీమతి, అక్కపల్లి శిరీష, వరలక్ష్మి, చిలక ప్రశాంత్, ఎగదండి అర్జున్ లతోపాటు నాయకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని పెద్దలింగాపూర్,అనంతారం గ్రామాల్లో గురువారం నిర్వహించిన రైతు అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ రాచకట్ల సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,తక్కువ వర్షపాతం దృష్ట్యా వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలని సూచించారు.వరికి బదులుగా మొక్కజొన్న,ఆము దం,కంది,పెసర,పొద్దు తిరుగుడు వంటి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు.మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుంటే రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ విధానాలను పాటించాలని,భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఆధారంగా ఎరువులను వినియోగించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలు,రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రజిత,వ్యవసాయ అధికారులు,గ్రామ ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.రైతులు తమ సందేహాలను తహసీల్దార్‌కు వివరించగా,వాటిపై తగిన సూచనలు, సలహాలు అందించారు.

కాలిన విద్యుత్ మీటర్ల స్థానంలో ఉచితంగా నూతన మీటర్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం కోళ్ల మద్ది గ్రామంలో కాలిపోయిన గృహ విద్యుత్ మీటర్ల స్థానంలో వినియోగదారులకు ఉచితంగా మీటర్లు అమర్చడం జరుగుతుందని టీజీఎన్ డీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టి. వేణు మధు తెలిపారు. గురువారము గ్రామంలో 11 కెవి విద్యుత్ వైర్ ద్వారా కాలిన గృహపకర మీటర్లను ఆయన పరిశీలించారు. కాలిన మీటర్లకు ఎలాంటి చెల్లింపులు లేకుండా ఉచితంగా మీటర్లు అమర్చి నిరంతరము విద్యుత్ అందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సేవలు అందించేందుకు టీజీఎన్ పి డీసీఎల్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వారి వెంట డివిజనల్ ఇంజనీర్ అంజయ్య, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్ కుమార్ లు పాల్గొన్నారు

నలుగురు కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై గంభీరావుపేట మండలంలోని నలుగురు కాంగ్రెస్ సభ్యులను సస్పెన్షన్ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గురువారము ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఒరుగంటి నరసింహులు, ఎలుక రాజు, సయ్యద్ నుస్రతుల్లా హుస్సేనీ, గంగి స్వామి లను సస్పెన్షన్ చేసినట్లు వెల్లడించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి వీరికి ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేయగా, వారు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ నిర్ణయాలు, సిద్ధాంతాలు, కార్యక్రమాలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు హెచ్చరించారు. పార్టీ క్రమశిక్షణకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని సూచించారు

గురుకుల డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



విద్యార్థినుల ఆరోగ్యమే వారి విద్యాభివృద్ధికి పునాది అని స్థానిక శాత్రాజుపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎస్.ఆర్.శర్మ అన్నారు. గురువారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాజీపేట పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ఎన్.స్వప్నలత, డాక్టర్ మహతి విద్యార్థినులకు బీపీ, హీమోగ్లోబిన్ తదితర పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లావణ్య, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు స్వప్న, సంధ్యారాణి, దీప్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతులు తక్కువ నీటి పంటలు సాగు చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఈ ఏడు ఎల్ నినో ప్రభావంతో రైతులు తక్కువ నీటి పంటలు సాగు చేయాలని తహసిల్దార్ మారుతి రెడ్డి సూచించారు. గురువారము గంభీరావుపేట మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఎల్‌నినో ప్రభావ నివారణ చర్యలపై అధికారులతో కలిసి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే చర్యలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించారు. వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున నీటి వినియోగంలో రైతులు పొదుపు పాటించాలన్నారు. నీటి సౌలభ్యతకు అనుకూలంగా పంటలు సాగు చేయాలని కోరారు. వర్షా బావ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ సాగు పద్ధతులు, మట్టి తేమ సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ శాఖల సూచనలు పాటిస్తూ అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలాపుద్దీన్, ఆర్ఐ ప్రశాంత్ లతోపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

అంత్యక్రియల కోసం 20 వేల రూపాయల కేటీఆర్ ఆర్థిక సహాయం.

ఎల్లారెడ్డిపేట, జులై 23,ప్రభాత వార్త

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పిట్ల వంశీ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ పంపించిన డబ్బులను సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ వంశీ అంత్యక్రియల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సహాయం వంశీ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

అపాయింటెడ్ డే వెంటనే ప్రకటించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో గురువారం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. దశాబ్దాల పాటు సంస్థ అభివృద్ధికి సేవలందించిన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం పొందాల్సిన పీఆర్సీ, డీఏ, పెన్షన్ తదితర ప్రయోజనాలు అందకపోవడం విచారకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుకు శాసనసభ, శాసన మండలి ఆమోదం లభించడంతో పాటు గవర్నర్ కూడా ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. అయితే ఎన్నికల కారణంగా అపాయింటెడ్ డే ప్రకటించలేకపోయారని చెప్పారు. ఆ రోజు ప్రకటించి ఉంటే ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, పెన్షన్,



ఇతర సేవా ప్రయోజనాలు లభించేవని అన్నారు. ఇటీవల ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేపట్టగా త్వరలో అపాయింటెడ్ డే ప్రకటిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి సమ్మెను విరమింపజేసిందని, ఇప్పుడు మాత్రం యూనియన్ ఎన్నికల తర్వాతే అపాయింటెడ్ డే ప్రకటిస్తామని చెప్పడం సరైన విధానం కాదని విమర్శించారు. విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల్లో ఎక్కువ మంది వృద్ధులేనని, వారికి తగిన పెన్షన్, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే అపాయింటెడ్ డే ప్రకటించి ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఆగస్టు 4న నిర్వహించనున్న ఖిచలో హైదరాబాద్ఖి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, తాను కూడా పాల్గొనేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో వైభవంగా గ్రీన్ కలర్ డే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రాంగణంలో గ్రీన్ కలర్ డే మరియు మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు, చిన్ననాటి నుంచే అవగాహన మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అందరూ ఆకుపచ్చ (గ్రీన్) రంగు దుస్తులు ధరించి హాజరయ్యారు. చిన్న పిల్లలు పచ్చని చెట్లు, పండ్లు మరియు కూరగాయల వేషధారణలతో అలరించారు. ప్రాంగణమంతా పచ్చని తోరణాలు మరియు మొక్కలతో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎ జీ ఎం రాజు మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి, కాలుష్యాన్ని నివారించడానికి ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఉంది. నేటి తరం పిల్లల్లో ప్రకృతిపై ప్రేమను పెంచడం శ్లాఘనీయంఖిఖి అని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు అతిథులు కలిసి పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల నీడనిచ్చే, పూల మరియు ఫల వృక్షాల మొక్కలను నాటారు. అంతేకాకుండా, నాటిన ప్రతీ మొక్కను సంరక్షించే బాధ్యతను విద్యార్థులకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ సేవల రాష్ట్ర కార్యదర్శి బాగోజి ముఖేష్ కన్నా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఢిల్లీ జంతర్ మంతర్ లో విద్యార్థుల ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ కన్నా. నీట్ ఎగ్జామ్ లో జరిగినటువంటి అవకతవకలపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీ జరగకుండా చూడాలని, విద్యార్థుల మీద ఎలాంటి కేసులు బనాయించవద్దని లేని పక్షంలో కాంగ్రెస్ సేవాదళ్ తరపున పోరాటం చేస్తామని అన్నారు.

రేపు జగిత్యాలలో రెండున్నర గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

మెడికల్ కాలేజీ ఆర్అండ్బీ రోడ్ విస్తరణ, 11 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా శుక్రవారం (జూలై 24) ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.11 కేవీ రామాలయం ఫీడర్ పరిధిలోని మాతా శిశు ఆస్పత్రి, మెడికల్ కాలేజీ క్రిటికల్ కేర్ సెంటర్, క్యాంప్ మసీదు,రేడియాలజీ హబ్ తదితర ప్రాంతాల్లో ఈ విద్యుత్ అంతరాయం ఉంటుందని, ప్రజలు, ఆయా సంస్థల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

రాజ్యసభ సభ్యుడు వెం నరేందర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేత

అసంపల్లి శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త;



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వెం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అసంపల్లి శ్రీనివాస్ గురువారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులతో పాటు పార్టీ బలోపేతం, సామాజిక సమతుల్యతకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా అసంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి మాదిగ సామాజిక వర్గం పార్టీకి అండగా నిలుస్తూ విధేయతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అయినప్పటికీ ఆ వర్గానికి రాజకీయంగా ఆశించిన స్థాయిలో అవకాశాలు లభించలేదని వివరించారు.దశాబ్దాలుగా పార్టీ కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు, ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు సముచిత రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని వెం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ బలోపేతానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని, రానున్న రోజుల్లో తన సేవలను గుర్తించి తగిన బాధ్యతలు అప్పగించాలని కోరారు.మాదిగ సామాజిక వర్గానికి రాజకీయంగా న్యాయం జరిగేలా పార్టీ అధిష్ఠానం దృష్టికి అంశాన్ని తీసుకెళ్లాలని, భవిష్యత్తులో తగిన అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వెం నరేందర్ రెడ్డిని అసంపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

జగిత్యాల వార్త

గీతా కార్మికుల పాలిట శ్రీరామ రక్ష కాటమయ్య రక్షణ కిట్లు

100 శాతం సబ్సిడీతో 105 కిట్లను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

సారంగాపూర్,ప్రభాత వార్త :



గీతా కార్మికుల ప్రాణ రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కిట్లు వారి పాలిట శ్రీరామ రక్షగా నిలుస్తాయని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం కొనాపూర్ గ్రామంలోని గురువారం ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంబట్ల, కొనాపూర్, పోచంపేట, అర్పపల్లి గ్రామాలకు చెందిన గీతా కార్మికులకు 100 శాతం సబ్సిడీతో కూడిన 105 కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.తాటి, ఈత చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదాల బారిన పడకుండా ఈ ఆధునిక రక్షణ కిట్లు గీతా కార్మికులకు ఎంతో ఉపయోగపడతాయని, వారి కుటుంబాలకు భరోసా ఇస్తాయని ఈ సందర్భంగా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో సర్పంచులు సొల్లు సురేందర్, కొలపాక రాధ రాజు, బాస మహేష్, బాపిరాజు, మ్యాకల శేఖర్, రమేష్, పాక్స్ చైర్మన్ నరసింహా రెడ్డి, ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్, బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి, తహసిల్దార్ వహీద్, ఎంపీడీఓ నీరజ, ఎంపీవో సలీం, గౌడ సంఘం అధ్యక్షులు గంగాధర్ గౌడ్, అరవింద్ గౌడ్, అర్జున్, శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యుల ఫోరం ప్రతినిధి నాంపల్లి, నాయకులు ఏనుగుల మల్లేష్, ఢిల్లీ రామారావు, జనార్దన్, ఎక్సైజ్ అధికారులు, మండల, గ్రామ నాయకులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష లీక్‌పై నిరసన జ్వాల

నేడు కొడిమ్యాల మండలంలో బంద్..



కొడిమ్యాల, ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి వర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త బంద్‌కు మద్దతుగా కొడిమ్యాల మండలంలో నేడు బంద్ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం, అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనగా కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. అలాగే విద్యార్థులకు సంఘీభావంగా నిరసనలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని పోలీసులు నిర్బంధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాల దేశవ్యాప్త బంద్ పిలుపునకు మద్దతుగా కొడిమ్యాల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ట్రస్టీలు, ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు జూలై 24న విద్యాసంస్థలను మూసివేసి ఉద్యమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎస్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు తమ తమ గ్రామాల్లో ఉదయం 9 గంటల వరకు పాఠశాలల బంద్ కార్యక్రమం నిర్వహించి, అనంతరం ఉదయం 10 గంటలకు కొడిమ్యాల మండల కేంద్రంలో జరిగే బంద్, నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు కొడిమ్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

పారమితలో తొలి ఏకాదశి వేడుకలు..

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ ఆల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్లో విద్యార్థి నాయకత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో నమూనా ఎన్నికల కార్యక్రమాన్ని, భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి నిర్వహించిన ఎన్నికల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా విభాగం, క్రమశిక్షణ విభాగం, అసెంబ్లీ, సాంస్కృతిక విభాగాలకు నాయకులను ఇబ్యాలెట్, పేపర్ బ్యాలెట్ విధానంలో విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులే బూత్ అధికారులు, ఎన్నికల అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు వంటి బాధ్యతలను విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ రెండు కార్యక్రమాలను నిర్వహించినట్లు స్కూల్ యాజమాన్యం పేర్కొంది...ఈ సందర్భంగా పారమిత పాఠశాలల ఛైర్మన్ డా.ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ నమూనా ఎన్నికల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందుతాయన్నారు. తొలి ఏకాదశి వేడుకలతో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, ఆధ్యాత్మిక విలువలు బలపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు విలువలను అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, సమన్వయకర్త దీప్తి రాణి, ఉపాధ్యాయులు, పి.ఈ.టీలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు



విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలి...

సాన్వి నవోత్సవం-2026 వేడుక....

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని సాన్వి జూనియర్ కాలేజ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం కొత్తపల్లి రోడ్, రేకుర్తిలోని ఓ వంక్షన్ హాల్‌లో నిర్వహించిన "నవోత్సవం-2026" సాంస్కృతిక వేడుకలకు ముఖ్య అతిథిగా మేయర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే, రేపటి భారత నిర్మాణ శిల్పులని అన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవా దృక్పథం పెంపొందించుకోవాలని సూచించారు. సాన్వి జూనియర్ కాలేజ్, డిఫెన్స్ అకాడమీ విద్యార్థులను పోటీ ప్రపంచానికి అనుగుణంగా తీర్చిదిద్దుతూ విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. లయన్స్ క్లబ్ నాయకుడు లయన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలన్నారు. సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సామాజిక సేవకుడు నాగేశ్వర్ మాట్లాడుతూ యువత సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ట్రెడిషనల్ యోగా గురువు మెహర్ కుశల్ మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. పోలీస్ సంఘం అధ్యక్షుడు మామిడాల సురేందర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, చట్టాల పట్ల గౌరవం ప్రతి విద్యార్థిలో ఉండాలని సూచించారు. కళాశాల ఛైర్మన్ అరంశెట్టి మునీందర్ మాట్లాడుతూ, విద్యార్థులను కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దడమే కాకుండా దేశానికి సేవ చేసే బాధ్యతగల పౌరులుగా తయారు చేయడమే సాన్వి జూనియర్ కాలేజ్, డిఫెన్స్ అకాడమీ లక్ష్యమన్నారు. నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తిని పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. " కం టూ లెర్న్, గో టూ సర్వ్"అమలు చేస్తూ విద్యార్థులను పోటీ ప్రపంచానికి సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు నవోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, గుంటుపల్లి స్వామి, వంశీధర్ రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....



కమిషనరేట్‌ను సందర్శించిన జోన్3 డిఐజి సన్‌ప్రీత్ సింగ్

భగత్ నగర్ ఘటనపై ఆరా

సైబర్ నేరాలపై డిజిపి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిఐజి, సీపీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

మల్టీ జోన్2 (జోన్3) డిఐజి సన్‌ప్రీత్ సింగ్ గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనరేట్‌కు విచ్చేసిన డిఐజికి కరీంనగర్ సీపీ గౌష్ ఆలం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సందర్శనలో భాగంగా, ఇటీవల కరీంనగర్‌లోని భగత్ నగర్‌లో మంగళవారం రాత్రి ఒక ఇంటిలో జరిగిన దోపిడీ ఘటనపై డిఐజి తీవ్రంగా స్పందించారు. ఈ కేసు పురోగతికి సంబంధించి సీపీ గౌష్ ఆలంను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీకి పాల్పడిన నిందితులను ఎంతటి వారైనా వదలకుండా, త్వరలోనే పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులను తక్షణమే కోర్టులో ప్రవేశపెట్టి, వారికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా బలమైన ఆధారాలతో కేసు నమోదు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర డీజీపీ సైబర్ నేరాల నియంత్రణ, నివారణపై నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీతో కలిసి డిఐజి సన్‌ప్రీత్ సింగ్ పాల్గొన్నారు. సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం, డిఐజి తన కార్యాలయానికి చేరుకుని వివిధ సెక్షన్లలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను, కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐజి కార్యాలయ సూపరింటెండెంట్ కౌసల్య, సీసీ వేణులతో పాటు ఇతర పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నేటి నుంచి సీబీఎస్ఈ క్లస్టర్7 ఖోఖో పోటీలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నేటి నుంచి సీబీఎస్ఈ క్లస్టర్ 7 ఖోఖో పోటీలు ప్రారంభంకానున్నాయనీ, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి అండర్14 విభాగంలో 87 జట్లు, అండర్17 విభాగంలో 55 జట్లు, అండర్ 19 విభాగంలో 13 జట్లు పోటీలకు హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు. నేడు ఉదయం 11 గంటలకు జరిగే ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సీబీఎస్ఈ రీజినల్ ఆఫీసర్ జంగం సునీల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు...





గ్రామాలభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.....

(బస్ సర్వీస్ ప్రారంభోత్సవం)లో ....

నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్.

వీణవంక, ప్రభాత వార్త

వీణవంక మండలము లో నీ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారీగా కృషిచేస్తుందని నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. జమ్మికుంట నుండి వీనవంక మండలములో నీ వయా బొంతుపల్లి ద్వారా గద్దపాక వరకు వెళ్ళి అదే బస్ తిరిగి జమ్మికుంట వరకు గ్ర గతములో నడిచి నిలిచిపోయిన సర్వీసును బొంతుపల్లి,ఘనముక్కుల సర్పంచులు బావు సంపత్ ,గాజుల శంకర్లు హుజురాబాద్ డిపో మేనేజర్ తిరిగి నడిపించాలని కోరగా గురువారం మేనేజర్ పంపించగా,బొంతుపల్లి గ్రామములో బస్ సర్వీస్ ను ప్రారంభించేందుకు గ్రామ సర్పంచ్ సంపత్ ఏర్పాటు చేయగా,దీనిని ముఖ్య అతిథిగా హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ హాజరై బొంతుపల్లి, గద్దపాక సర్పంచ్ లు,కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించామన్నారు.అంతేకాకుండా , ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.మహిళా శక్తి ద్వారా మహిళలకు ప్రయోజనం చేకూరే పనులు చేస్తున్నామన్నారు.గ్రామాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు కృషిచేస్తానన్నారు. మహిళలంతా ఉచిత బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.దీనికి ముందు గ్రామములో 60 ఎకరాల రైతులకు ఉపయోగ పడే 8 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టు ను ప్రణవ్ ప్రారంభించారు. ఈ సర్వీసు మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం,వ్యవశాఖ మంత్రి నాగేశ్వర రావు కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కెటి రఘుపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్,మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,మార్కెట్ డైరెక్టర్లు సునీల్,శ్రీపతి రెడ్డి,సతీష్,రషీద్ మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య, మధుకర్,మాజీ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి,నేతలు జైపాల్ రెడ్డి,కోమల్ రెడ్డి,భావు సంపత్ తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.



పెండింగ్ లో ఉన్న ఎస్ఐఆర్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి... ఆర్డీవో జల కుమారి...

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ లో ఉన్న ఎస్ఐఆర్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవో జల కుమారి అన్నారు. గురువారం జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ జల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ప్రతి అర్హుడైన ఓటరుకు అవకాశం కల్పించేలా స్థానిక కౌన్సిలర్లు, బీఎల్ఓలు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆర్డీఓ సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి సమన్వయంతో జమ్మికుంట పట్టణ పరిధిలోని 30 వార్డుల కౌన్సిలర్లు బీఎల్ఓలతో కలిసి గ్రౌండ్ లెవెల్‌లో ప్రతి ఓటరును గుర్తించి, ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను వంద శాతం విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ గడ్డం సుధాకర్ రెడ్డి, ఆర్ ఐ శంకర్, కౌన్సిలర్లు చందా రాజు, కొలుగూరి సురేష్, దిడ్డి కోమల, మంద రాధ, సంబంధిత అధికారులు, బిఎల్ఓ లు పలువురు పాల్గొన్నారు.



ప్రజారోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యం

-- మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని, ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని స్పష్టం చేశారు. గురువారం ఉదయం 5 గంటలకే ఆమె పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యటించి, పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న చెత్త సేకరణ, డ్రైనేజీల పూడికతీత పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం పారిశుధ్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి, కార్మికుల హాజరును పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని, కేటాయించిన సమయానికి పనుల్లో పాల్గొని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

ఈ తనిఖీలో భాగంగా పారిశుధ్య కార్మికులతో ముఖాముఖి మాట్లాడిన చైర్ పర్సన్, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రక్షణ పరికరాలు, వేతనాలు, ఇతర సదుపాయాల గురించి ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీ తరపున ఎల్లప్పుడూ వారికి పూర్తి అండగా ఉంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు ఇన్స్పెక్టర్లు, పారిశుధ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

-- ముందస్తు చర్యల పై అధికారులతో మున్సిపల్ చైర్ పర్సన్ సమీక్ష..!

ఎల్ నినో ప్రభావం వల్ల హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో నీటి కొరత ఏర్పడకుండా ఉండేందుకు ముందస్తుగా అధికారులు చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి. కిషన్ తో కలిసి నీటి కొరత ఏర్పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణ జనాభా కు అనుగుణంగా నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని తాగునీటికి ఇబ్బంది లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. నీటి వనరులను సమృద్ధిగా వాడుకోవాలని, రాబోయే కాలంలో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు చేపట్టవలసిన చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఏఈ నరేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పీఎం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో నీట్ పరీక్ష పత్రాలు లీక్ అంశం పట్ల లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు, డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నీట్ పేపర్ లీకేజీ బాధిత విద్యార్థుల పోరాటానికి సంఘీభావం తెలిపిన పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అక్రమ అరెస్టును ఖండిస్తూ పీఎం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, వారి పోరాటానికి సంఘీభావం తెలపడానికి వెళ్లిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పేపర్ లీకేజీ వంటి తీవ్రమైన అంశంలో బాధితులకు అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని వారు పేర్కొన్నారు. దేశ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న పరీక్షల అవకతవకలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడిన బాధిత విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిరంతరం పోరాడుతుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లెల తిరుపతిరెడ్డి, కనుమల్ల రామకృష్ణ, ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, ఇంగ్లే రామారావు, పెద్ది శివకుమార్, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, ఏలేటి రఘుపతి రెడ్డి, బక్కతట్ల రవీందర్, కల్లెం సత్యనారాయణ రెడ్డి, వంగ రామకృష్ణ, ఎక్కటి మధుసూదనరెడ్డి, గంధం రవీందర్, మీద రాజయ్య, మూడేళ్ళ రమేష్, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, మూడెత్తుల మల్లేష్, మర్రి వీరారెడ్డి, ఆకుల రాము, జిల్లెల సందీప్ రెడ్డి, గూడెపు ఓదేలు, గోలి కిరణ్, పరమేష్, కారింగల రాజేందర్, బొమ్మ శ్రీనివాస్, మట్ట అరవింద్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, అకినేపల్లి వెంకటేష్, ఎడ్ల కిషన్‌రెడ్డి, పశునుటి అన్వేష్, ఆరే రమేష్ రెడ్డి, భోగం చిరంజీవి, రెడ్డి సారంగం, భోగం సాయిరాం, రావుల రాజబాబు, సామల రాజిరెడ్డి, ఇంద్రారెడ్డి లతో పాటు పలువురు పాల్గొన్నారు.



ఓటు నమోదు సవరణలో పాల్గొన్న వొడితల ప్రణవ్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తన స్వగ్రామమైన



సింగాపూర్‌లో ఓటు నమోదు సవరణ ప్రక్రియలో భాగంగా ఎస్.ఐ.ఆర్ ఫారమ్‌ను నింపి, సంబంధిత బి.ఎల్.ఓ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగాపూర్ గ్రామ సర్పంచ్ సంపత్, పాక్స్ చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంజుల సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములపల్లిలో సీజనల్ వ్యాధుల వైద్య శిబిరం

98 మందికి ఉచిత చికిత్స

పరిశుభ్రత పాటించాలని ప్రజలకు వైద్యుల సూచన

కమలాపూర్: ప్రభాత వార్త

వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను ముందుగానే అదుపు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. హనుమకొండ జిల్లా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, అంబాల ఉపకేంద్రం పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని కమలాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వర్షాకాలంలో దోమల వల్ల, కలుషిత నీటి వల్ల జ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి జ్వర సర్వే చేయాలి. ఎవరికైనా జ్వరం లేదా ఇతర లక్షణాలు కనిపిస్తే వెంటనే గుర్తించి ప్రాథమిక చికిత్స అందించాలి. అవసరమైతే వారిని వెంటనే కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి" అని సూచించారు.గ్రామ ప్రజలకు పలు సూచనలు చేస్తూ "ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడండి. దోమల నివారణకు చర్యలు తీసుకోండి. జ్వరం వచ్చిన వెంటనే నిరక్ష్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోండి" అని కోరారు.శిబిరంలో వైద్యులు మొత్తం 98 మందికి పూర్తిస్థాయి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. జ్వర లక్షణాలు ఉన్న 6 మందికి రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుర్రం దిలీప్, పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ మానస, హెల్త్ ఎడ్యుకేటర్ రవీందర్, ఏఎన్ఎం జ్యోతి, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, బాబు, ఆశా కార్యకర్తలు రమ, ఇందిర తదితరులు పాల్గొని శిబిరాన్ని



హుజూరాబాద్ వార్త

ఓటరు నమోదు ప్రక్రియలో హుజురాబాద్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి

-- కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఎస్ఐఆర్ (సమగ్ర ప్రత్యేక ఓటరు నమోదు) ప్రక్రియలో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి, మిగతా నియోజకవర్గాలకన్నా హుజురాబాద్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం



హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండల, పట్టణ బిఎల్ఏలతో ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త, బిఎల్ఏ రాబోయే ఎన్నికలను, ప్రస్తుత ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఎంతో బాధ్యతగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు వార్డు, గ్రామాల్లో మ్యాపింగ్, అన్ మ్యాపింగ్ సంబంధించి పూర్తి వివరాలు ఖచ్చితంగా బిఎల్ఏల దగ్గరే ఉండాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాబితాలో ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు తలెత్తితే, ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత కో ఆర్డినేటర్లకు సమాచారం అందజేసి వాటిని పరిష్కరించుకోవాలని అన్నారు. పార్టీ విజయానికి బూత్ స్థాయి బలామే కీలకమని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో కష్టపడి ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి హుజురాబాద్‌ను అన్ని నియోజకవర్గాలకన్నా ప్రథమ స్థానంలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, మండల, పట్టణ అధ్యక్షులు, వార్డ్ అధ్యక్షులు, బిఎల్ఏలు పాల్గొన్నారు.

జమ్మికుంట నుంచి భూపాలపల్లికి మరో ఆర్టీసి బస్సు ప్రారంభం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

జమ్మికుంట నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేసేందుకు మరో కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించినట్లు హుజురాబాద్ ఆర్టీసీ డిఎం రవీంద్రనాథ్ తెలిపారు. ఇప్పటికే జమ్మికుంట నుంచి ఒక బస్సు నడుస్తుండగా, తాజాగా రెండో బస్సును అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ కొత్త బస్సు సర్వీసు జమ్మికుంటలో ఉదయం 7:30, 10, మధ్యాహ్నం 12:30, 3 గంటలకు బయలుదేరుతుందని, అలాగే భూపాలపల్లి జిల్లా కేంద్రం నుంచి ఉదయం 9:45, మధ్యాహ్నం 12:20, సాయంత్రం 5 గంటలకు తిరుగు ప్రయాణం ఉంటుందని తెలిపారు. ప్రయాణికులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ.

వీణవంక ప్రభాత వార్త:

వీణవంక మండలము పోతిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ 2022..24 వరకు జరిగిన అక్రమాలపై మండలములోని రామకృష్ణ పూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నేత అప్పని హరీష్ ఇటీవల జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయగా,జిల్లా అధికారుల ఆదేశానుసానుసారం గురువారం డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గజ్జెల్ల మొగిల్యయ్య ఆధ్వర్యములో ఫిర్యాదు దారుని ఎదుటవిచారణ జరిపారు.విచారణ జరిపిన నివేదికను జిల్లా అధికారులకు పంపనున్నట్లు అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ విచారణలో అప్పటి సెక్రటరీ శ్రీనివాస్,ప్రస్తుత సెక్రటరీ సుష్మా లు పాల్గొన్నారు.

రామగుండం చెరువుకు మహర్దశ తీసుకవస్తా

ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్

అంతర్గాం, ప్రభాత వార్త :

రామగుండం పట్టణం లోని పెద్ద చెరువును అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతగా ఏర్పాటు చేస్తూ చెరువు భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే రామగుండం మేయర్ మహంకాళి స్వామి,జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ లతో కలిసి పెద్ద చెరువు ప్రాంతాన్ని సందర్శించి ఈ మేరకు మాట్లాడారు. రామగుండం చెరువు మండే ఎండల్లో సైతం నీటితో కళకళ లాడుతూ ఉంటుందని చెరువు చుట్టూ పటిష్టంగా కట్ట నిర్మించి చెరువు ప్రాంతమంత ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. త్వరలో చెరువు పూడిక తీయించి మరింత జల కళను సంతరించుకునేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.రామగుండం పట్టణం సుందరీకరణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటానని



తెలిపారు.అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీ లో శిథిలావస్థ లో నున్న కట్టాడాలను పరిశీలించి సదరు భూములను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.కార్యక్రమం లో రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్,స్థానిక తహసీల్దార్ రవీందర్, కార్పొరేటర్లు దారంగుల కుమార్, బధావత్ నర్సమ్మ సారయ్య నాయక్, నాయకులు సలీం బేగ్,తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్ రిక్వెస్ట్ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపాలి

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

గోదావరిఖని, మంథని డిపో మేనేజర్లకు వినతిపత్రం అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:

శాంతినగర్ రిక్వెస్ట్ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపాలి అని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కోరారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని 1, 2, 3, 21వ వార్డు శాంతినగర్ లో గోదావరిఖని, మంథని డిపో మేనేజర్లు శ్రవణ్ కుమార్, కవితలకు బస్సులు ఆపాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ జూన్ 10న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా రిక్వెస్ట్ బస్ స్టాప్ ప్రారంభోత్సవం జరిగింది అన్నారు. అక్కడ బస్సులు ఆపకపోవడంతో ఈరోజు అధికారులకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. శాంతినగర్ లో కోదండ రామాలయం, సబ్ రిజిస్ట్రేషన్



కార్యాలయం ఉండడం వల్ల నిత్యం ప్రయాణికుల సందడి ఉంటుందని చెప్పారు. పెద్దపల్లి నుండి హైదరాబాద్, హైదరాబాద్ నుండి పెద్దపల్లి వచ్చే ప్రయాణికులు రాత్రి పూట బస్టాండ్ నుండి శాంతినగర్ వైపు కాలినడకన వస్తుంటే బంగారు ఆభరణాలు చోరీకి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బస్సులు ఆపాలని కోరినట్లు తెలిపారు. రేపటి నుండి బస్సు డ్రైవర్లు అందరికీ శాంతినగర్ వద్ద బస్సులు ఆపేలా సూచనలు చేస్తామని డిపో మేనేజర్లు హామీ ఇచ్చారు.

సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో త్రాగునీటి సరఫరాకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో త్రాగునీటి సరఫరాను నిరంతరాయంగా కొనసాగించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ త్రాగునీటి కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి చేపట్టిన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో త్రాగు నీటి సరఫరా మరింత సజావుగా జరిగేందుకు అవసరమైన అదనపు పనులు ఏవైనా ఉంటే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని బోర్‌వెల్, చేతి పంపుల వద్ద వర్షపు నీటి సంరక్షణకు ఉపయోగపడే రీఛార్జ్ గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేసి, సెప్టెంబర్ నెలాఖరు నాటికి 100 శాతం పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూగర్భ జలాల పెరుగుదలకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడతాయని, పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్‌కు సంబంధించిన పెండింగ్ పనులను ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తిచేసి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరాకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈ. ఈ.పూర్ణచందర్, మిషన్ భగీరథ ఇంట్రా ఎస్ఈ గంగాధర శ్రీనివాస్, డీఈలు, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

జూలపల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ శాఖల పనితీరు క్షేత్రస్థాయిలో మెరుగుపడి ప్రజలకు నాణ్యమైన,పారదర్శకమైన సేవలు అందేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.ఈ మేరకు గురువారం జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జూలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి చదవడం,రాయడం,వంటి ప్రాథమిక నైపుణ్యాలు పూర్తిస్థాయిలో సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించాలని,విద్యా ప్రమాణాల పెంపే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ సమీకృత సంక్షేమ బాలికల హాస్టల్ సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థినులకు అందుతున్న ఆహారం,వసతి, పరిశుభ్రత,భద్రత,ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.హాస్టళ్లలో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు నాణ్యతతో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.జూలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఇతర పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు జాప్యం లేకుండా పారదర్శకంగా,వేగవంతంగా సేవలు అందించడం ప్రతి అధికారికి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మన్విత్ పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు

అంతర్గాం, ప్రభాతవార్త:



ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి, సుధాకర్ దంపతుల కుమారుడు గాదె మన్విత్ పటేల్ 9వ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా మన్విత్ పటేల్ కేక్ కట్ చేసి జన్మదినాన్ని జరుపుకోగా, కుటుంబ సభ్యులు అతనికి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. మన్విత్ విద్యాభ్యాసంలో రాణిస్తూ, ఆయురారోగ్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వేడుకల్లో బంధుమిత్రులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

రాజ్యసభ సభ్యుడు వెం నరేందర్ రెడ్డిని కలిసిన

కాంగ్రెస్ నేత అసంపల్లి శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త;



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వెం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అసంపల్లి శ్రీనివాస్ గురువారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులతో పాటు పార్టీ బలోపేతం, సామాజిక సమతుల్యతకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా అసంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి మాదిగ సామాజిక వర్గం పార్టీకి అండగా నిలుస్తూ విధేయతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అయినప్పటికీ ఆ వర్గానికి రాజకీయంగా ఆశించిన స్థాయిలో అవకాశాలు లభించలేదని వివరించారు.దశాబ్దాలుగా పార్టీ కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు, ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు సముచిత రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని వెం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ బలోపేతానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని, రానున్న రోజుల్లో తన సేవలను గుర్తించి తగిన బాధ్యతలు అప్పగించాలని కోరారు.మాదిగ సామాజిక వర్గానికి రాజకీయంగా న్యాయం జరిగేలా పార్టీ అధిష్ఠానం దృష్టికి అంశాన్ని తీసుకెళ్లాలని, భవిష్యత్తులో తగిన అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వెం నరేందర్ రెడ్డిని అసంపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

ఓదెలలో ప్రత్యేక ఓటర్ గణన

92.38 శాతం పూర్తి

ఓదెల, ప్రభాతవార్త :



ఓదెల మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తహసీల్దార్ వనజా నాయక్ తెలిపారు మండలంలోని 40 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 35,226 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 32,188 మంది ఓటర్లకు సంబంధించిన ఫారాలను విజయవంతంగా అప్లోడ్ చేసినట్లు ఆమె వెల్లడించారు. దీంతో మండలంలో ప్రత్యేక ఓటర్ గణన ప్రక్రియ 92.38 శాతం పూర్తయినట్లు పేర్కొన్నారుమిగిలిన ఫారాల అప్లోడ్ ప్రక్రియను కూడా వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) సమన్వయంతో పనిచేస్తూ గణన ప్రక్రియను విజయవంతంగా కొనసాగిస్తున్నారని ఆమె వివరించారు.

రాహుల్ గాంధీ అరెస్ట్ ను నిరసిస్తూ ధర్నా

రామడుగు, ప్రభాతవార్త :

ఏఐసీసీ అగ్ర నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సీనియర్ నాయకులు విద్యార్థుల కోసం ఢిల్లీ లోని ప్రధాన మంత్రి నివాసం వద్ద శాంతియుతంగా ధర్నా చేయగా వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తప్పుబడుతూ, నిరసనగా చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రామడుగు మండల కేంద్రం బస్టాండ్ నుండి ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యం లో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఈ నిరసనలు అనేవి అగవాని నీట్ పరీక్ష



లను రాష్ట్రాలకు అప్పచెప్పలని ప్రజా వ్యతిరేక బీజేపీ పార్టీని గద్దె దించే వరకు మా పోరాటం ఆగదని ఎందరో విద్యారుల ఆత్మహత్యలకు కారణం కేంద్రం లోని నరేంద్ర మోడీ బీజేపీ పార్టీ అని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి,శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులను పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించి హింసను సృష్టించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, సర్పంచులు దావా అనంతరెడ్డి ,మొయిజ్ నాయకులు ఉప్పని అంజని ప్రసాద్ వెన్నెరాజ మల్లయ్య పంజాల శ్రీనివాస్ గౌడ్ మాజి సర్పంచ్ లు గునుగొండ అశోక్, కాడె,శంకర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురాం గౌడ్,జక్కుల బాబు కత్తి మధు, ఆత్మ కమిటీ మెంబర్ బండారి భువన్ గౌడ్, కర్ణ శీను, అజయ్, మహేష్, జవ్వాజి అజమ్, ఈశ్వర్, వెంకటేష్, రవి మల్లేశం, స్వామి, వేణు, అంజయ్య,పోశయ్యమండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నీట్ పేపర్ లీక్ ఘటనపై ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

రామడుగు, ప్రభాతవార్త :



నీట్ పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షుడు అనుపురం పరుశురాం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నాడు మండల కేంద్రంలో ప్రధాన మంత్రి మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పరుశురాం గౌడ్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని విమర్శిస్తూ, నీట్ పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను వెంటనే శిక్షి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ మామిడి దిలీప్ కుమార్,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,మల్యాల అక్షయ్ కుమార్,మిల్కీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్,రంగు శ్రీనివాస్ ,బీమా ఈశ్వర్,అనుపూరం సంజీవ్, భువన్ కుమార్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దుట్లలో సర్ ప్రక్రియ సక్సెస్

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలంలోని మద్దుట్ల గ్రామంలో చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియ నూరు శాతం సక్సెస్ అయ్యింది, ఈ మేరకు గ్రామంలోని 315 ,316 పోలింగ్ బూతులలో నిర్వహించిన సర్ ప్రక్రియ కార్యక్రమాన్ని గురువారం మండల తహసిల్దారు శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి పరిశీలన జరిపి నూరు శాతం సక్సెస్ చేసిన బి ఎల్ ఓ పవన్ రావు, స్వరూప రాణి లను అభినందించారు, గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి , జి పి ఓ శంకర్ పాల్గొన్నారు,



నేడు విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

మల్యాల /ప్రభాత వార్త



యువతపై పోలీసుల దాష్టీకానికి నిరసనగా జూలై 24న చేపట్టిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలమ కృష్ణారెడ్డి కోరారు, విద్యార్థులపై పోలీసుల అరాచకాలు, వేధింపులకు నిరసనగా, కాంగ్రెస్ యూత్ మద్దతుతో ఆల్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూలై 24న చొప్పదండి నియోజకవర్గవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల సంపూర్ణ బంద్‌కు అధికారికంగా పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు,డిల్లీలోశాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం, అక్రమ అరెస్టులకు నిరసనగా చేపడుతున్న ఈ బంద్ కార్యక్రమానికి విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా సహకరించాలని ఆయన కోరారు,

చొప్పదండిలో రెపరెపలాడిన బీఎంఎస్ పతాకం

ఘనంగా 72వ స్థాపనా దినోత్సవ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:



భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 72వ స్థాపనా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చొప్పదండిలో బీఎంఎస్ నాయకుడు రేషవేణి వేణు ఆధ్వర్యంలో బీఎంఎస్ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేషవేణి వేణు మాట్లాడుతూ, 1955 జూలై 23న దత్తోపంత్ థేంగడి స్థాపించిన భారతీయ మజ్దూర్ సంఘ్ నేడు దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఎదిగి, కోట్లాది మంది కార్మికుల హక్కులు, సంక్షేమం, సామాజిక భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్మికుల ప్రయోజనాలతో పాటు దేశ ప్రయోజనాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ, పారిశ్రామిక శాంతి, ఉత్పాదకత, జాతీయ అభివృద్ధి లక్ష్యాలతో బీఎంఎస్ పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్ట్రీట్ వెండర్స్, ఆటో యూనియన్ సభ్యులు, బీఎంఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి చెస్ విజేతగా చొప్పదండి సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థి

ఆల్ ఇండియా అండర్ 12 చెస్ టోర్నీలో విజేతగా

నిలిచిన ఆకుల శౌర్య బంగారు పతకం పొందిన శౌర్య

అభినందించిన చైర్మన్ శ్రీ పాల్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలంలోని కొలిమికుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన విద్యార్థి ఆకుల శౌర్య జాతీయ స్థాయి చెస్ పోటీలలో విజేతగా నిలవడం హర్షణీయం అని సిద్ధార్థ స్కూల్స్ చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. సిద్ధార్థ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న శౌర్య, ఆల్ ఇండియా 4వ చెస్ ఛాంపియన్‌షిప్ అండర్12 విభాగం టోర్నమెంట్ లో విజేతగా నిలిచి ప్రశంసా పత్రము, బంగారు పథకమును పొందాడు. ఈ నెల 18, 19 తేదీల్లో కరీంనగర్‌లోని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో కన్వెన్షన్ వేదికగా రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో శౌర్య తన ప్రతిభను ప్రదర్శించాడు. ఈ సందర్భంగా చెస్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచినందుకు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్, చెస్ ట్రైనర్ తదితరులు అభినందించారు.

రాష్ట్ర తైక్వాండో పోటీలకు ఎంపిక పోటీలు

రాష్ట్ర క్రీడలకు ఎంపికైన క్రీడాకారుల

వివరాలు ప్రకటించిన నిర్వాహకులు

చొప్పదండి,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణ ప్రాంతంలోని ఎస్ ఆర్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో గురువారం కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్, జూనియర్ తైక్వాండో పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గందే సంతోష్ ముఖ్యఅతిథిగా మరియు తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నేవురి సతీష్ కుమార్ అబ్జర్వర్ గా హాజరైనారు. ముఖ్యఅతిథిగా హాజరైన గందె సంతోష్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఆగస్టు నెల 8వ తేదీ నుండి 10 వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో జరిగేటువంటి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దొంతుల మనోహర్, జిల్లా కోచ్ లు రాజేందర్, కిరణ్ కుమార్, రాజేష్, లహరి, నాగమణి, అంజలి, రమ్య, దివ్య శ్రీ, సంధ్య, సాయి , ఈశ్వర్ , హాజరైనట్లు పోటీల నిర్వాహకుడు కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీగాద సంతోష్ తెలిపారు.



రాహుల్ గాంధీపై దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి

వేములవాడ టౌన్, ప్రభాతవా

నీట్ ప్రశ్న పత్రం లీకేజీ పై ప్రశ్నిస్తే రాహుల్ గాంధీ పై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని వేములవాడ మునిసిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి మద్దతుగా వేములవాడలోని తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద గురువారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... ఢిల్లీ నిరసన కార్యక్రమంలో



రాహుల్ గాంధీపై జరిగిన దాడి రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రజల తరఫున ప్రశ్నించే నాయకుడి గొంతును అణిచివేయాలని కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఇటువంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగం, లౌకిక విలువల పరిరక్షణకు కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య చిలుక రమేష్ పులి రాంబాబు తో పాటు పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

వేములవాడలో ఎమ్మెల్యే నివాసం వద్ద ఉద్రిక్తత,

భారీ పోలీసు బందోబస్తు

వేములవాడ టౌన్,ప్రభాతవా

ఎంపీ బండి సంజయ్ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా వేములవాడలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నివాస ముట్టడికి బీజేపీ పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పలువురు బీజేపీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. రాహుల్ గాంధీపై దాడి ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసనలకు ప్రతిస్పందనగా బీజేపీ నేతలు ఆందోళనకు పిలుపునిచ్చారు. నిన్న కరీంనగర్‌లో



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ క్యాంపు కార్యాలయాన్ని కాంగ్రెస్ నాయకులు ముట్టడించిన నేపథ్యంలో, వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసాన్ని ముట్టడిస్తామని బీజేపీ నాయకులు ప్రకటించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వేములవాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో బీజేపీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు బోనాల శివ, వంగల శ్రీనివాస్, కొల్లేపు ముత్యం ,మైలారం శ్రీనివాస్ తో పాటు బీజేపీ నాయకులు రేగుల మల్లికార్జున్, బుర్ర శేఖర్ గౌడ్, రాపల్లి శ్రీధర్ సహా పలువురు ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నివాసం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ శ్రీనివాసులు స్వయంగా పర్యవేక్షిస్తూ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

ఁసిలికానాంధ్రఖి వేడుకల్లో మిద్దె వినీత్ ఒగ్గు కథ ప్రదర్శన

వేములవాడ టౌన్, ప్రభాత వా



ప్తద కళారూపం ఒగ్గుకథ ఖండాంతరాలు దాటనుంది. ఒగ్గుకథా సామ్రాట్ దివంగత మిద్దె రాములు వారసత్వాన్ని అందిపుచ్చుకున్న ఆయన మనుమడు మిద్దె వినీత్, తండ్రి పరశురాములుతో కలిసి అమెకాలో ప్రదర్శన ఇవ్వనున్నారు. సిలికానాంధ్ర 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ప్రదర్శన ఇవ్వనున్న ఆయనకు పట్టణ గౌడ సంఘ కులస్తులు అభినందనలు తెలిపారు

..రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసన..

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

తెలంగాణ చౌక్ వద్ద వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టారు నీటు పరీక్ష లీకేజీ పై విద్యార్థులపై దాడి చేయడం ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ఖండిస్తున్నామని రూరల్ మండల అధ్యక్షుడు కరుణాకర్ పేర్కొన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రొండి రాజు వకుల భరణం శ్రీనివాస్ మరియు తిరుపతిరెడ్డి శంకర్ నరసయ్య ప్రసాద్ అనిల్ ఆదిల్ పాషా ప్రవీణ్ హుస్సేన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

ఎరువుల కొరతతో రైతుల అవస్థలు..

ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేటలోని సింగిల్ విండో సహకార సంఘంలో యూరియా ఎరువుల కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా సింగిల్ విండోలో యూరియా నిల్వలు లేకపోవడంతో రైతులు ఎరువుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చుట్టుపక్కల గ్రామాలకు నిజామాబాదు, మరిమడ్ల గ్రామాల్లో సొసైటీల ద్వారా యూరియా సరఫరా జరుగుతున్నప్పటికీ, మండల కేంద్ర రైతులకు మాత్రం అందుబాటులో లేకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు.పంటలకు కీలక సమయంలో యూరియా అందక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే తగిన నిల్వలు ఏర్పాటు చేసి సరఫరా చేయాలని సంబంధిత అధికారులను రైతులు కోరారు.

నీట్ లీకేజీపై కొనరావుపేటలో కాంగ్రెస్ ఆందోళన

ప్రభాత వార్త కోనరావుపే ట

మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ, విద్యార్థుల సమస్యలు, అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులను నిరసిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అయిన విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. లీకేజీ కారణంగా లక్షలాది మంది విద్యార్థులు, కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయని, నెలల తరబడి కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం బాధాకరమని విమర్శించారు.లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వరుస వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ జిల్లా నాయకులు గొట్టే రుక్మిణి సర్పంచులు మస్కూరి కాశీరాం అప్పల భూషణం. సింగం శ్రీహరి. పసుల పోచయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన భవనాలకు నిధులు



వేములవాడ రూరల్ ప్రభాతవార్త

రూరల్ మండలంలో ఆర్డిఓ మరియు తహసిల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఆది శ్రీనివాస్ మరియు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు ఇప్పుడు ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో ఈ రెండు నూతన భవనాలు నిర్మించినట్లు వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు కరుణాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వకులా భరణం శ్రీనివాస్ తిరుపతిరెడ్డి అనిల్ సురేష్ పరశురాం బాలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

వేములవాడ వార్త

కాంగ్రెస్ శాంతియుత నిరసన

చందుర్తి / ప్రభాతవార్త

నిట్ ప్రశ్న పత్రాల లీకేజీని నిరసిస్తూ చందుర్తిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం పార్టీ మండల అధ్యక్షులు గోట్టే ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం శాంతియుత నిరసన చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నీట్ ప్రశ్న పత్రాల లీకేజీని నిరసిస్తూ కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమం లో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై దాడి జరగడం హేయమైన చర్యని ప్రభాకర్ అన్నారు, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు నాగం కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ కి పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు, ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింత పంటి రామస్వామి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి నాయకులు పులి సత్యం, భీమరాజు కనకరాజు, దారం రామచంద్రం, అవారీ రమేష్, ఎగోలపు శ్రీనివాస్, గసికంటి ప్రభాకర్,సంటి ప్రసాద్, అజయ్, ధర్మపురి శ్రీనివాస్, దూది శ్రీనివాసరెడ్డి,ముస్కు మల్లారెడ్డి, పుల్కం మోహన్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ దిష్టిబొమ్మ దహనానికి బిజెపి యత్నం

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధానికి బిజెపి శ్రేణులు గురువారం సాయంత్రం ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు, దేశ రాజధాని ఢిల్లీలో నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంపై ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతుండగా కేంద్రమంత్రి బండి సంజయ్ కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డారని బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆరోపిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు, ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సానుభూతి కోసం ఆందోళన కార్యక్రమాలు చేస్తూ బిజెపి పార్టీని బదనం చేస్తున్నారని ఆరోపించారు, ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ శ్రీనివాస్, రాజశేఖర్, షిరిడి మల్లేశం, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, కరుణాకర్, మారుపాక దేవయ్య సిరికొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్లెక్సీలను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

వేములవాడ టౌన్, ప్రభాతవా



వేములవాడలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలకు ముందే అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన భారీ ప్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది... శుక్రవారం ప్రతాప రామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో భారీ ప్లెక్సీలను ఏర్పాటు చేశారు.అయితే గురువారం ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఈ చర్య తీసుకున్నట్లు సిబ్బంది తెలిపారు.జన్మదిన వేడుకలకు ఒక్కరోజు ముందే ప్లెక్సీల తొలగింపు జరగడం పట్టణంలో చర్చకు దారితీసింది. ప్రతాప రామకృష్ణ రాజకీయ జీవితంలో ఇలాంటి ఘటన ఇదే తొలిసారని ఆయన అనుచరులు చెబుతున్నారు.ఈ పరిణామంపై ప్రతాప రామకృష్ణ ఎలా స్పందిస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కాగా ప్లెక్సీల తొలగింపు వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ లోకేష్ ను వివరణ కోరగా గత కొన్ని రోజుల క్రితం మున్సిపల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకే చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ప్లెక్సీలను తొలగించినట్లు తెలిపారు. ఎవరు కూడా మున్సిపల్ నిబంధనల ప్రకారం చౌరస్తాలలో ప్లెక్సీలను ఏర్పాటు చేయవద్దని సూచించారు

మెడికల్ బోర్డు పరీక్షలో పారదర్శకత పాటించాలి

పాత పద్ధతి లాగా ఇన్వాలి డేషన్ చేయాలి

రామగిరి ప్రభాతవార్త

మెడికల్ బోర్డు పరీక్షల్లో పారదర్శకత పాటించాలని కార్మికులకు న్యాయం జరిగే విధంగా పాత పద్ధతిలో ఇన్వాలి డేషన్ చేయాలని ఏఐటియూసి నాయకులు అన్నారు. గురువారం ఆర్ జి త్రీ ఏరియా లోని అన్ని గనుల మేనేజర్లకు గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియు సీ నాయకులు మాట్లాడుతూ, మెడికల్ బోర్డు పరీక్షల్లో పారదర్శకత పాటించాలని,



కార్మికులకు న్యాయం జరిగే విధంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని, అన్యాయమైన కార్మికులకు ఇన్వాలిడేషన్ నిర్ణయాలను పునఃసమీక్షించాలని యాజమాన్యాన్ని కోరారు. ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డులో 20 ఇన్వాలిడేషన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, పాత పద్ధతి విధానం లాగా 80 ఇన్వాలిడేషన్ చేయాలనీ బోర్డు కు ఎక్కువ సంఖ్యలో కార్మికుల ను పిలవాలనీ కోరుతూ కార్మికులు అందరూ కలిసి మెమోరాండం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ జి త్రీ ఏరియా ఆఫీస్ బేరేర్స్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటి రావు, అన్ని గనుల పిట్ కార్యదర్శిలు, ఈ, గంగాధర్ , ఎం.సురేష్, జి. శ్రీనివాస్ మరియు అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు, వివిధ కమిటీ మెంబర్స్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యం- పేదలకు అండగా ఉంటాం

జిల్లా అధ్యక్షులు సురేందర్ పటేల్

రామగిరి ప్రభాతవా ర్త

మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యమని నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్ పటేల్ అన్నారు. గురువారం పన్నూర్ గ్రామం లో గల సాయిరాం గార్డెన్స్‌లో రామగిరి ,కమాన్పూర్ మండలాల మున్నూరు కాపు కుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్, రాష్ట్ర కార్యదర్శి అమిరిశెట్టి రామస్వామి హాజరై మాట్లాడారు.జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో కులబంధువులను ఏకం చేసేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నామనీ, గ్రామీణ ప్రాంతాల్లో సహాయం అవసరమైన పేద మున్నూరు కాపు కుటుంబాలను గుర్తించి, గ్రామ సంఘాలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా సంఘం తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అలాగే జిల్లా హెడ్ క్వార్టర్‌లో మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి స్థల సేకరణే ప్రాథమిక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. స్థల కేటాయింపు కోసం స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే, జిల్లా మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. మున్నూరు కాపు సంఘం ఏ ఒక్క



పార్టీకి పరిమితం కాదని, అన్ని పార్టీల్లో ఉన్న కులబంధువులను కలుపుకొని ఐకమత్యంగా ముందుకెళ్తుందని వ్యాఖ్యానించారు.

కల్లబొల్లి ప్రకటనలను నమ్మవద్దు

జిల్లా అధ్యక్ష ఎన్నికలు రాష్ట్ర నాయకత్వం, అన్ని మండలాల నాయకుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఏకగ్రీవంగా జరిగాయని సురేందర్ గుర్తుచేశారు. కొందరు వ్యక్తులు "పేపర్ కమిటీలు" ప్రకటిస్తూ కులబంధువుల్లో అయోమయం సృష్టించేందుకు యత్నిస్తున్నారని, అటువంటి వారికి గ్రామ సంఘాల మద్దతు లేదని తేల్చిచెప్పారు. అతిత్వరలోనే మండల నాయకులతో చర్చించి సమగ్రమైన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. రాబోయే రోజుల్లో పెద్దపల్లిలో విద్యార్థుల కోసం సకల సౌకర్యాలతో కూడిన హాస్టల్ ఏర్పాటు చేసి, మన పిల్లల ఉన్నత చదువులకు బాటలు వేస్తామని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పలు సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు, పేదలకు సహాయక చర్యలు, జిల్లా కార్యవర్గానికి నాయకుల పేర్ల స్వీకరణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పూదరి శ్రీనివాస్, ఉప్పు రాజ్‌కుమార్, భూత్కూరి నరసింహం, అమిరిశెట్టి పూర్ణచందర్, మల్క విక్రాంత్ లతో పాటు మున్నూరు కాపు రామగిరి మండల అధ్యక్షులు కుడిది చలం, మండల యూత్ అధ్యక్షులు కొప్పుల సునీల్, గౌరవ అధ్యక్షులు తోట చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి లింగం రమేష్, జాయింట్ సెక్రటరీ లక్కాకుల సంజీవ్, కొండ శ్రీనివాస్, ఎలువాక ఓదెలు, మైనీద కుమార్, ఎలువాక కొమురయ్య, గాజుల ప్రసాద్, మోలుమూరి శ్రీనివాస్, ఐలి మధు, బండి మహేందర్, కొమ్ము నాగన్న, కాశెట్టి తిరుపతి, తోట శంకర్, రౌతు శివ, బూస శ్రీనివాస్, మైనీద జయన్న పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలి

జిల్లా వైద్యాధికారిణి పవిత్ర

రామగిరి ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవల సంఖ్య పెరిగేలా చూడాలని, పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించాలని, సీజనల్ వ్యాధులు నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారిణి వై పవిత్ర అన్నారు. గురువారం ఆకస్మికంగా కమాన్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు డా. వై. పవిత్ర, డా. శ్రీరాములు, డా. లక్ష్మీ భవాని ఆకస్మికంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులు, ప్రసూతి గది ఇతర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని, వార్డులు, లేబర్ రూమ్ ఆసుపత్రి ఆవరణలో క్రమం తప్పకుండా ఫ్యూమిగేషన్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని, సాధ్యమైనంత ఎక్కువగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రసవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యాధికారి డా. సల్మా బేగం



ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది కొరతను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించి తక్షణమే ఒక స్టాఫ్ నర్స్‌ను ఆరోగ్య కేంద్రానికి కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడ్డ కాంట్రాక్టు కార్మికుడికి మెరుగైన వైద్య చికిత్స అందించాలి

రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఏ ఎల్ పి గని లో గురువారం జరిగిన ప్రమాదంలో వెన్సర్ కాంట్రాక్ట్ కార్మికుడు గుంట మల్లేష్ కు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఐఎన్టి యుసి కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్ రీజినల్ జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి అన్నారు. ప్రమాదంలో గాయపడి కరీంనగర్ సన్ రైస్ ప్రైవేట్ హాస్పటల్ చికిత్స



పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు మల్లేష్ ను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా కనీస వేతన లా చైర్మన్ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జన ప్రసాద్ చరవాణి ద్వారా డాక్టర్ తో మాట్లాడి కాంట్రాక్టు కార్మికుడు మల్లేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

మంథని వార్త



మంథని సంగీత నృత్య కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని సంగీత నృత్య పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్టు కళాశాల ప్రిన్సిపల్ కే.శారద పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్ కోర్స్, రెండు సంవత్సరాల డిప్లమా కోర్సుల లో చేరుటకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. కర్ణాటక గాత్రం, కూచిపూడి నృత్యం, పేరిణి నాట్యం, మృదంగం, వీణ, వయోలిన్ మొదలగు కోర్సులకు ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 20వ తేదీ లోపు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాల కార్యాలయంలో రూ.25 ఫీజు చెల్లించి దరఖాస్తులు పొందవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం పట్టణంలోని సంగీత నృత్య కళాశాల కార్యాలయాన్ని సందర్శించాలని ఒక ప్రకటనలో కోరారు.

పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ల జీతాలను విడుదల చేయాలి

రామగిరి ప్రభాతవార్త

బిబిజి రాంజీ ఉపాధి హామీలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ రామగిరి ఎంపీడీవో బద్రి శైలజారాణి కి రామగిరి మండల ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం వినతిపత్రం అందజేశారు. వి బి జి రాంజీ (ఉపాధి హామీ)లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న తమకు గత మూడు నెలలుగా జీతాలు ప్రభుత్వం చెల్లించక ఇబ్బందులకు గురవుతున్నామని, దీనివల్ల మా కుటుంబాల పోషణ, పిల్లల చదువులు, ఇంటి అద్దె, రుణాల చెల్లింపులు మరియు ఇతర నిత్యావసర ఖర్చులు నిర్వహించడం చాలా ఇబ్బందిగా మారిందని కావు న మా పరిస్థితిని దయతో పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని ,ఇకపై ప్రతి నెలా జీతాలు సకాలంలో అందేలా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పేరవేణి కొమురయ్య, రాజయ్య, ముప్పిడి నాగేష్, సతీష్, బద్రి, సంధవేణ జ్యోతి, సంపత్, జాంగిర్, తదితరులున్నారు.

ఘనంగా బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్ జి 3 ఏరియా యూనియన్ కార్యాలయంలో భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ 72 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఆర్ జి టు బ్రాంచ్ కార్యదర్శి ఉష్కమల్ల వంశీ , అధ్యక్షతన నిర్వహించగా ఆర్ జి త్రీ ఏరియా ఉపాధ్యక్షులు రౌతు రమేష్ భారతీయ మజ్దూర్ సంఘ్ జెండాను ఆవిష్కరించారు, ఈ వేడుకలకు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ అరుకల ప్రసాద్ మాట్లాడుతూ సంఘం ఆశయాలు, కార్మిక హక్కుల పరిరక్షణకు బిఎంఎస్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో.సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి పిన్నమనేని వేణుగోపాల్ రావు ,కార్యదర్శి దాసరి శ్రీనివాస్ గౌడ్,ఏరియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ నరసయ్య, ఎండి జానీ, ఫిట్ కార్యదర్శిలు మర్రి సంతోష్, మినిగు సంతోష్, పాక కృష్ణ, కిరణ్, అనుప రమేష్ ,గారుకందుల మహేష్,చాట్ల వెంకటేష్, షిఫ్ట్ ఇన్చార్జీలు రాయవేణి రమేష్,గాజువేని తిరుపతి, అరుణ్,వెంకట్ సాయి, సోషల్ మీడియా ఇన్చార్జ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సగం ధరకే నిరుపేదలకు విద్యుత్ మీటర్లు

వేములవాడ, ప్రభాతవార్త:

సగం ధరకే నిరుపేదలకు విద్యుత్ మీటర్లు మంజూరు చేసినట్లు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. గురువారం వేములవాడ పట్టణంలోని 13, 14, 15 వార్డులలో విద్యుత్ మీటర్లు లేని నిరుపేద కుటుంబాలకు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు టీజీజీఎన్పీడీసీఎల్ అధికారులతో మాట్లాడి, బీపీఎల్ పథకం ద్వారా కేవలం 1,325 రూపాయలకే నిరుపేద లబ్ధిదారులకు కొత్త విద్యుత్ మీటర్లను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ



గతంలో నిరుపేదలు మీటర్లు లేక కరెంటు తీగలకు నేరుగా వైర్లు వేసి విద్యుత్తును ఉపయోగించుకునే వారని, దాంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన దుస్థితి ఉండేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిరుపేదల కల నెరవేరుతోందన్నారు. ప్రమాదరహితంగా ప్రతి ఇంట్లో మీటర్ ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కిలోమీటర్ కంటే ఎక్కువ దూరం ఉన్న చోట కనెక్షన్ అవసరమైతే 4,000 నుండి 5,000 రూపాయలు చెల్లిస్తే కొత్త స్తంభాలు వేసి సరఫరా అందిస్తారని పేర్కొన్నారు. మీటర్లు పొందినవారు బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్ మధు, టీజీజీఎన్పీడీసీఎల్ డీఈ వెంకటరమణ, ఏఈ సిద్ధార్థ, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



బాడీ ఫ్రీజర్ విరాళం



గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలం లోని మల్లన్నపేట, వెంగలాపూర్, శంకరావుపేట, నందిపల్లె గ్రామాల ప్రజల సౌకర్యార్థం రూ.60 వేల విలువైన బాడీ ఫ్రీజర్‌ను ఎన్ఆర్ఐ భోజేందర్ రెడ్డి మల్లన్నపేట గ్రామపంచాయతీకి విరాళంగా అందజేశారు.తాత ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా భోజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నాలుగు గ్రామాల్లో ఎవరైనా అకాల మరణానికి గురైనప్పుడు పార్థివ దేహాన్ని భద్రపరచేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకుని, గ్రామ ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ బాడీ ఫ్రీజర్‌ను అందజేసినట్లు తెలిపారు.విదేశాల్లో ఉంటూనే స్వగ్రామ అభివృద్ధి, ప్రజల అవసరాల పట్ల స్పందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ బాడీ ఫ్రీజర్ నాలుగు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శంకరావుపేట,మల్లన్నపేట,వెంగళాపూర్,సర్పంచ్ లు గోలి గంగారెడ్డి,సిద్ధంకి లక్ష్మి మల్లారెడ్డి, రామ్ రెడ్డి,శంకరావుపేట ఉపసర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, మల్లన్నపేట మాజీ ఎంపీటీసీ భీమ సత్యం,గ్రామస్తులు ఆవారి చందు, గాజుల తిరుపతి, ఉల్లెంగుల రాజమోళి, భోగ తిరుపతి, గాదం లింగన్న, గట్ల సత్యం, గుగ్గిళ్ల నరేష్, గాదం గంగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నివాసం ముట్టడిని ఖండిస్తూ బీజేపీ నిరసన

రామగిరి ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నాన్ని నిరసిస్తూ బీజేఎ కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ వద్ద నిరసన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆందోళన చేపట్టారు. సతీష్ మాట్లాడుతూ, ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. దేశ రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ, నిరసన కార్యక్రమాలు రాజ్యాంగబద్ధమైన పరిమితుల్లోనే జరగాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా బీజేపీ ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే స్పందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు మట్ట శంకర్, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్, మండల ప్రధాన కార్యదర్శి పంతకాని విశ్వతేజ్, పెద్దపల్లి శ్యాంసుందర్, మండల ఉపాధ్యక్షుడు పిల్లి చంద్రయ్య, సదానందం, కార్యదర్శి అగ్గి శ్రావణ్, సంపత్, శ్రీమన్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులపై విద్యార్థుల క్షేత్ర పర్యటన



చందుర్తి ప్రభాతవార్త :

చందుర్తి లోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గురువారం విద్యార్థులకు వ్యవసాయ పద్ధతులపై విద్యార్థుల క్షేత్ర పర్యటనను నిర్వహించారు. పాఠశాల పరిసరాల్లోని పంట పొలాల్లోకి వెళ్లి రైతుల మార్గదర్శకంతో వరి సాగు విధానంపై అవగాహన కల్పించారు.నారు పెంపకం, నీటి నిర్వహణ,వరి నాట్లు అవలంబించాల్సిన యజమాన్య పద్ధతులను దగ్గరుండి పరిశీలించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వరి నాట్లు నాటడం ద్వారా వినూత్నమైన అభ్యసన అనుభవాన్ని పొందారు.ఇక్కడ ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, ఉపాధ్యాయులు రాచకొండ ప్రసాద్,రాకం రవి కుమార్, కా పిల్ల నరేష్,స్వప్న,శైలజ ఉన్నారు.

ఇంకుడు గుంటలు నిర్మించాలి

జూలపల్లి,ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంకుడు గుంతలు లేని ఇండ్లను 2 రోజుల్లో గుర్తించి గ్రామ పంచాయతీ తీర్మానం చేసి మంజూరుకు ప్రణాళిక పంపాలని మండల అధికారుల సమావేశంలో పేర్కొన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మజ అధ్యక్షతన, ఏపిడి సత్యనారాయణ, డిఆర్పి అనిల్, ఎంఏఓ,ఏఈఓ(పిఆర్),ఏఈ((ఇంట్ర),ఏఈ (హౌసింగ్), ఏపిఓ, ఏపీఎం, ఏఈఓ లు,టి ఏ,పంచాయతీ కార్యదర్శులు,విఓఏ లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కి సోక్ పిట్ నిర్మించాలి. అన్ని హ్యాండ్ బోర్ ల వద్ద తప్పనిసరిగా కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మించాలి. ఏఈ ఇంట్రా వారితో చర్చించాలి.అన్ని ప్రభుత్వ భవనాలకు రైన్ వాటర్ హార్వి స్టింగ్ పిట్ నిర్మించాలి. 5 ఎకరాల లోపు వ్యవసాయ భూములు ఉన్న వారిలో ఆసక్తి గలవారిని గుర్తించి ఫార్మ్ పాండ్ నిర్మించేలా చూడాలి.ఇ అగ్రిక ల్చర్ డిపార్ట్మెంట్ వారు,ఐకెపి వారు గుర్తించిన వాటిని వారు నిర్మించే లా ఎంఎఓ, ఏఈఓ,ఐకెపి,ఏపీఎం,సీసీ లు ఎక్కువ బాధ్యత తీసుకోవాలి. పీపీవీ,బిపిపివి, సంపద వనాలలో కూడా ఫార్మ్ పాండ్ నిర్మించేలా చూడాలి,ప్రతి గ్రామంలో 5 నిర్మించేలా చూడాలి.కరెంట్ మోటర్ లు బిగించి ఉన్న బోర్ ల వద్ద బోర్ వెల్ రీఛార్జ్ పిట్ లు తవ్వించాలి.మ్యాజిక్ డ్రైన్ ప్రతి జిపి లో ఒకటి తయారు చెయ్యాలి.ప్రస్తుతం ఉన్న ఇంకుడు గుంతలు వాడుకలో వచ్చేలా చూడాలి. రోజు జిపి కి 30 మంది లేబర్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.



ధర్మపురి,ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి



ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణ పనులు నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని,నాణ్యత విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని ఆదేశించారు. నిర్మాణ పనులకు సంబంధించి ప్లాన్ మ్యాప్ ను పరిశీలించి, విద్యార్థులకు సరిపడా సౌకర్యాల ఏర్పాటు గురించి అధికారులతో చర్చించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యాధికారి కె.రాము, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

పంటల సాగు విషయంలో రైతులను చైతన్యపరచాలి.

ధర్మపురి.ప్రభాతవార్త.

ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితులు ఉన్నందున పంటల సాగు విషయంలో రైతులను చైతన్యపరచాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్నినో ప్రభావం,ఆరుతడి పంటల ప్రణాళిక గురించి ధర్మపురి డివిజన్ లోని వివిధ మండలాల వ్యవసాయ శాఖ అధికారులు,సిబ్బందితో గురువారం స్థానిక రైతు వేదికలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పంటల సాగు సంబంధించి రైతులకు అందించాల్సిన సూచనల గురించి వివరించారు. రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలైన కంది,మొక్కజొన్న, వేరుశనగ, జొన్న తదితర ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులను చైతన్య పరచాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆత్మ డి పి డి సుధాకర్, ధర్మపురి ఏడిఏ రామచందర్, విద మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సత్వర న్యాయం అందించాలి



పెగడపల్లి, ప్రభాతవార్త:

ప్రజలకు సత్వర న్యాయం అందేలా ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం పెగడపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, జనరల్ డైరీ, ఆర్మ్‌రూమ్, లాకప్, స్టోర్స్ తదితర విభాగాలను పరిశీలించి కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రాధాన్యం ఇవ్వాలని, రిసెప్షన్‌లో పిటిషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించి ప్రతి దరఖాస్తుదారునికి రసీదు అందజేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సిబ్బంది దృష్టి సారించాలని సూచించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మల్యాల సీఐ రాజ్‌కుమార్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై కిరణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఐదు లక్షల ఆసరాతో తీరిన 'ఇంటి' కల!

ఇందిరమ్మ పథకంతో నెరవేరిన దశాబ్దాల స్వప్నం

తీరిన అద్దె భారం.. సొంత ఇంట నిండిన సంబురం

జిల్లాలో పూర్తయిన 3,470 గృహాలు

లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 216 కోట్లు జమ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



అర్హులైన నిరుపేదలకు సొంతింటి ధీమా కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖిఇందిరమ్మ ఇండ్ల పథకంఖి రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతంగా ముందుకు సాగుతోంది. ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో దశాబ్దాల తరబడి సొంతిల్లు లేక అల్లాడుతున్న పేదల కల సాకారమవుతోంది. ఇన్నాళ్లూ అనుభవించిన అద్దె భారం, నివాస ఇబ్బందులు తొలగిపోవడంతో లబ్ధిదారుల ఇళ్లల్లో ఆనందం, ఆత్మగౌరవం వెల్లివిరుస్తున్నాయి.సొంత స్థలం ఉన్న పేదలు ఇల్లు కట్టుకునేందుకు దశలవారీగా రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం నేరుగా ఖాతాల్లో జమ చేస్తోంది. ఈ పథకాన్ని జిల్లాలో వేగవంతంగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తోంది.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పరిశీలిస్తున్నారు. అధికారులకు తగిన మార్గనిర్దేశం చేస్తూ పనుల్లో వేగం పెంచడంతో లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారు.మొత్తం మంజూరైన ఇండ్లు7,367ముగ్గు పోసినవి (మార్కింగ్)5,932బేస్‌మెంట్ స్థాయి 5,138గోడల స్థాయి 4,534స్లాబ్ స్థాయి 4,229 కాగా 3470 ఇండ్లు పూర్తయ్యాయి.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 3,470 ఇండ్ల నిర్మాణాలు పూర్తి కాగా, లబ్ధిదారులకు సంబంధించి రూ. 216 కోట్ల నిధులను ప్రజా ప్రభుత్వం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. నిర్మాణాలు పూర్తయిన ఇండ్లలో లబ్ధిదారులు పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ సహాయం.. సద్వినియోగం..

జిల్లాలోని చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు తమ సొంత స్థలంలో ప్రజా ప్రభుత్వం విడతల వారీగా అందజేసిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని రూ. 5 లక్షలలోపే తమ సొంత ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని తమ దశాబ్దాల కలను నెరవేర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంతో పడుతున్న ఇబ్బందులు, అద్దె భారాలు దూరమై స్వగృహకల నెరవేరిందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందించిన సహాయం లోనే అధికారుల సూచనల మేరకు లబ్ధిదారులు ప్రతి పనికి ప్రణాళిక ప్రకారం డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వ ఆర్థిక సహాయంతోనే ఇండ్లను పూర్తి చేసుకోవడం మంచి పరిణామం.

ఐదు లచ్చల ఇల్లు అయింది..

మారుపాక నర్సవ్వ



కట్టలింగంపేట, చందుర్తి మండలంసొంత ఇల్లు లేక మస్తు కిరాయి ఇండ్లల్ల తిరిగినం. మాకు దేవునోలే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిరు. ఆల్లు ఇచ్చిన రూ. ఐదు లచ్చలోనే ఇల్లు అయింది. కిరాయి బాధలు తప్పినయి. మాకు ఇల్లు ఇచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీన్ననకు, కలెక్టర్ మేడమ్ అగ్రవాల్ కు పది వేల దండాలు.

ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డం

పల్లికొండ మోనిక, కట్టలింగంపేట, చందుర్తి మండలం



నా పేరు పల్లికొండ మోనిక. మేము సొంత ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డం. అద్దె ఇంట్లో ఉండి కిరాయి చెల్లిస్తూ ఆర్థికంగా సమస్యలు ఎదురుకున్నాము. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ. 5 లక్షల్లోనే ఇల్లు కట్టుకున్నాం. ఇల్లు ఇప్పించి.. ఆర్థిక సహాయం మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గారికి ధన్యవాదాలు.

రామగుండంలో అధికార పార్టీకి షాక్..!

కార్పొరేటర్ల సామూహిక గైర్హాజరు

హైదరాబాద్ శిక్షణ తరగతులను బహిష్కరించిన ప్రజాప్రతినిధులు

మేయర్, కమిషనర్ తీరుపై పెరుగుతున్న అసంతృప్తికి

ఇదే నిదర్శనమా?

కార్పొరేషన్ కార్యాలయం వద్దే నిలిచిపోయిన ప్రత్యేక బస్సులు

ఆరు నెలల్లోనే అధికార పార్టీలో అసమ్మతి..

రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నగరపాలక సంస్థ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కార్పొరేటర్ల శిక్షణ కార్యక్రమానికి రామగుండం కార్పొరేషన్‌కు చెందిన మెజార్టీ కార్పొరేటర్లు గైర్హాజరు కావడం రాజకీయంగా సంచలనంగా మారింది. పాలకవర్గం ఏర్పడిన కొద్ది నెలల్లోనే ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం అధికార పార్టీలో పెరుగుతున్న అసమ్మతికి అద్దం పడుతోందన్న చర్చ సాగుతోంది.రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల వార్డు సభ్యులకు ఎన్‌ఐయూఎం, పురపాలక పరిపాలన శాఖ సంయుక్తంగా హైదరాబాద్ గచ్చిబౌలి ఆడిటోరియంలో నాలుగు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గురువారం ఉదయం రామగుండం కార్పొరేటర్లు హాజరు కావాల్సి ఉండగా, అందుకోసం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ప్రత్యేక బస్సులను కూడా సిద్ధం చేశారు. అయితే కార్పొరేటర్లు రాకపోవడంతో బస్సులు కదలకుండా నిలిచిపోయాయి. కేవలం ఒకరిద్దరు మాత్రమే వ్యక్తిగత వాహనాల్లో హైదరాబాద్‌కు వెళ్లినట్లు సమాచారం.ఈ పరిణామం వెనుక మేయర్, కమిషనర్ వ్యవహారశైలిపై నెలకొన్న అసంతృప్తే ప్రధాన కారణమని కార్పొరేటర్ల వర్గం బహిరంగంగానే పేర్కొంటోంది. ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని, అభివృద్ధి పనులపై తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని, సమావేశాలు, నిర్ణయాల్లో సమన్వయం లేకుండా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇదే అసంతృప్తి ఇప్పుడు శిక్షణ కార్యక్రమం బహిష్కరణ రూపంలో బయటపడిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.ఇటీవల నగరపాలక సంస్థ కార్యాలయంలో చోటుచేసుకున్న పరిణామాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు పార్టీ భేదాలను పక్కనబెట్టి ఒకే వేదికపై నిరసనకు దిగడం అప్పట్లో సంచలనంగా మారింది. నగర పాలనలో నెలకొన్న సమస్యలు, అధికారుల వైఖరిపై వారు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఆ ఘటన మరవకముందే ఇప్పుడు శిక్షణ కార్యక్రమాన్ని బహిష్కరించడం పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తోందని స్థానిక రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. పాలకవర్గం ఏర్పడిన కేవలం ఆరు నెలల్లోనే అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లు అసమ్మతి గళం వినిపించడం కాంగ్రెస్ నాయకత్వానికి ఇబ్బందికరంగా మారింది. సాధారణంగా శిక్షణ కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు నిర్వహిస్తుంటారు. అలాంటి కార్యక్రమాన్నే సామూహికంగా బహిష్కరించడం వెనుక స్పష్టమైన రాజకీయ సందేశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.మరోవైపు, శిక్షణకు వెళ్లకపోవడానికి నగరపాలక అధికారుల సమన్వయ లోపమే కారణమని కొందరు కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. కార్యక్రమానికి సంబంధించి సరైన సమాచారాన్ని అందించకపోవడం, ప్రజాప్రతినిధులతో చర్చించకుండా ఏకపక్షంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు చెబుతున్నారు. ఈ ఘటనతో రామగుండం రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేస్తుందా? అధికార పార్టీలో అసంతృప్తి మరింత ముదురుతుందా? లేక పార్టీ నాయకత్వం జోక్యంతో పరిస్థితి సద్దుమణుగుతుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కార్పొరేటర్ల ఈ వైఖరి రానున్న రోజుల్లో నగరపాలక సంస్థ పాలనపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.





ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల, దరూర్ క్యాంపులోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని విద్యార్థులకు అనుకూలంగా ఉండే విధంగా కిచెన్ షెడ్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా నిర్మించాలని నిర్మాణం పనులలో ఎలాంటి నిరక్ష్యం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, గుత్తే దారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేధింపుల ఆరోపణలు నిజమే

అంతర్గత కమిటీ నివేదిక ఇద్దరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను సరెండర్ చేసిన కరీంనగర్ మున్సిపల్ కమిషనర్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఓ మహిళా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తనను వేధింపులకు గురిచేస్తూ, అసభ్యకరంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ ఇద్దరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన కమిషనర్ సంబంధిత అంశంపై అంతర్గత మహిళా ఫిర్యాదుల కమిటీ ద్వారా విచారణ జరిపించారు. ఫిర్యాదు అందిన అనంతరం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ప్రభుత్వ మహిళా ఉద్యోగులతో కమిటీని ఏర్పాటు చేసి, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సమగ్రంగా విచారణ నిర్వహించారు. ఫిర్యాదుదారు, సంబంధిత ఉద్యోగుల వాంగ్మూలాలతో పాటు ఇతర వివరాలను కూడా కమిటీ పరిశీలించినట్లు సమాచారం.

ఆరోపణలు నిజమని నివేదిక

విచారణ అనంతరం సంబంధిత ఇద్దరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై చేసిన వేధింపుల ఆరోపణలు నిజమేనని కమిటీ తన నివేదికలో పేర్కొంటూ మున్సిపల్ కమిషనర్‌కు సమర్పించింది. ఉమెన్ కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకున్న కమిషనర్ ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ అభినవ్‌ను వారధి సొసైటీకి, సిస్టమ్ అసిస్టెంట్ గణేష్‌ను సీడీఎంఏకు సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యాలయాల్లో మహిళలకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడంలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

కాంట్రాక్టు కార్మికులకు హక్కులపై అవగాహన

-సింగరేణి ఆర్జీ1 ఏరియాలో ప్రత్యేక సదస్సు

గోదావరిఖని, ప్రభాత వార్త:సింగరేణి ఆర్జీ1 ఏరియా సివిల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కార్మిక హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు గురువారం సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, కార్మిక చట్టాల ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు లభించే హక్కులు, విధి నిర్వహణలో పాటించాల్సిన బాధ్యతలను వివరించారు. సంస్థ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, హక్కులపై అవగాహనతో పాటు విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తే సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చని సూచించారు.ఈఎస్ఐ ద్వారా కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు అందే వైద్య సేవలు, ఉచిత చికిత్స, మందులు, ఆసుపత్రి సేవలు, ప్రసూతి సదుపాయాలు, ప్రమాద బీమా ప్రయోజనాలపై సమగ్ర సమాచారం అందించారు. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు క్రెడిట్ కార్డుకు అనుబంధంగా లభించే బీమా రక్షణ, ప్రమాద సమయంలో అందే ఆర్థిక సహాయం, బీమా సదుపాయాలను వినియోగించుకునే విధానాన్ని వివరించారు.కార్యక్రమంలో కార్మికులు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. కార్మికుల సంక్షేమం, భద్రత, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.సదస్సులో సివిల్ డీజీఎం కేడీవీ వరప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రతాప్ గిరి రాజు, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, ప్రణీత్, అజయ్, సివిల్ విభాగం సూపర్వైజర్లు, సిబ్బంది, వివిధ కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు ఉద్యోగులు, తోటమాలీలు, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

కోరపల్లిలో భూభారతి , రీసర్వే పై అవగాహన.....

భూభారతి రీ సర్వేతో సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం.....

ఆర్డీవో జల కుమారి, తహసిల్దార్ గడ్డం సుధాకర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

భూభారతి రీసర్వే ద్వారా సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూ రికార్డులు పారదర్శకంగా రూపొందుతాయని ఆర్డీఓ జల కుమారి, తహసిల్దార్ గడ్డం సుధాకర్ అన్నారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ (శ్రీధర్) అధ్యక్షతన



గురువారం భూభారతి రీసర్వే పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జల కుమారి, తాసిల్దార్ గడ్డం సుధాకర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న రీసర్వే వల్ల ప్రతి రైతుకు తమ భూములపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని అన్నారు. రైతులు రీ సర్వే ప్రక్రియలో పూర్తిస్థాయిలో అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేసి రీ సర్వే ప్రక్రియ విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ (శ్రీధర్), ఉప సర్పంచ్ అరెల్లి దివ్య, ఆర్డీవో జల కుమారి, తాసిల్దార్ గడ్డం సుధాకర్, భూమి కొలతల విభాగం సహాయ సంచాలకులు కిషన్ రావు, డిప్యూటీ తహసిల్దార్ ఏ శంకర్, ఆర్ఐ ఎన్ సత్యనారాయణ, సర్వేయర్లు, ఏఈ, ఏఈఓ, జీపిఓలు భాను ప్రసన్న చందర్ రాజు పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దృష్టి బొమ్మ దగ్ధం.....

కాంగ్రెస్ నాయకులు దేశ రాజధానిలో అలజడి సృష్టించే ప్రయత్నం మానుకోవాలి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. సంఘ విద్రోహ శక్తులు కాక్రోచ్ పార్టీ పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ దేశ అత్యున్నతమైన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం, ప్రధాని నివాసం ముందు ధర్నా కార్యక్రమ పేరుతో విద్యార్థుల ముసుగులో సంఘవిద్రోహులను ప్రోత్సహిస్తూ విదేశాల నుండి వచ్చినటువంటి సొమ్ముతో కాక్రోచ్ పార్టీ నాయకులు దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టి, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి పరిస్థితులు దేశంలో తీసుకువస్తామని, పోలీసులపై, ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేస్తూ, వాహనాలు ధ్వంసం చేస్తూ దేశ రాజధానిలో అలజడి సృష్టించే ప్రయత్నం మానుకోవాలని జమ్మికుంట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రాజేష్ ఠాకుర్, కైలాసకోటి గణేష్, అడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, కేస స్వరూప, ఇటుకాల స్వరూప, గంగాభవాని, రాకేష్ ఠాకూర్, సతీష్, సురేష్, నగేష్, బల్సుకురి రాజేష్, శ్రీవర్తి ప్రవీణ్, ఆకుల పోచయ్య, నసీరుద్దీన్, బొనగిరి ప్రజీత్, పనికారి రమేష్, అనిల్, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్, నెల్లి రాజు, సమ్మిరెడ్డి, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొలకాని అరవింద్ తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులపై దాడి దుర్మార్గం కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయాలి

నీట్ రద్దు చేసి సీట్ల భర్తీ బాధ్యత రాష్ట్రాలకివ్వాలి

ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్

కమలాపూర్: ప్రభాత వార్త.

నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ శాంతియుతంగా ధర్నా చేస్తున్న దేశ విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన దాడిని ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ "ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతి విద్యార్థికి ఉంది. కానీ మోడీ ప్రభుత్వం ఆ హక్కును కాలరాస్తూ పోలీసులతో దాడులు



చేయిస్తోంది. పోరాడుతున్న విద్యార్థులను తీవ్రవాదులుగా, దేశద్రోహులుగా ముద్ర వేయడం అత్యంత హేయమైన చర్య" అని మండిపడ్డారు. "నీట్ పేపర్ లీకేజీలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. ప్రధాని నరేంద్ర మోడీ కూడా నైతిక బాధ్యత వహించాలి. కేంద్రం పెత్తనం వల్లనే పరీక్షల పవిత్రత దెబ్బతింటోంది. లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారు" అని ఆరోపించారు. గత 20 రోజులుగా విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ చేస్తున్న నిరాహార దీక్షను వెంటనే విరమింపజేయాలని, నిరసన చేస్తున్న విద్యార్థి సంఘాలతో ప్రధాని, హోం మంత్రి బేషరతు చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. "వైద్య విద్యలో రాష్ట్రాల హక్కులను కేంద్రం లాక్కుంది. అందుకే ఈ అవకతవకలు జరుగుతున్నాయి. కాబట్టి నీట్ ను రద్దు చేసి మెడికల్ సీట్ల భర్తీ బాధ్యతను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలి. లేనిపక్షంలో ప్రజా సంఘాలన్నీ కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ నిరసనలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లా వినోద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిలువేరు సంపత్ మాదిగ, జిల్లా నాయకుడు శనిగరపు రవీందర్, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుక శ్రీనువాస్, నాయకులు అల్లకొండ శంకర్, ఈసంపెల్లి జయరాజు.. తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి.....

చట్టసభలో నూరు బాషా కార్పొరేషన్ ఏర్పాటుకై

ప్రశ్నిస్తానని మల్లన్న హామీ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఇటీవల మన రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల కుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందని దీనిలో దూదేకుల నూర్ భాషా కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా పక్కన పెట్టిందని దీనిని తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని దూదేకుల నూర్ భాషా జేఏసీ లీగల్ సెల్ ఇంచార్జ్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో ఎమ్మెల్సీ మల్లన్న కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రానున్న వర్షాకాలపు శాసనసభ సమావేశాల్లో నూర్భాష కులస్తుల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రశ్నిస్తానని ఏర్పాటు చేసేంతవరకు వదిలి పెట్టనని ఈ సందర్భంగా మల్లన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూర్భాష జేఏసీ జాయింట్ సెక్రెటరీ రంజాన్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన కేబుల్ ఆపరేటర్లు.....

రూ.50,016 ఆర్థిక సాయం అందజేత...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తూ ఇటీవల మృతిచెందిన దాసరి రామ్మూర్తి గౌడ్ కుటుంబానికి జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక ప్రాంతాలకు చెందిన కేబుల్ ఆపరేటర్లు అండగా నిలిచారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ. 50,016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రామ్మూర్తి గౌడ్ స్వస్థలం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం



కొలనూరు గ్రామం. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉండటంతో వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేబుల్ ఆపరేటర్లు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్లు మాట్లాడుతూ, కష్టకాలంలో తోటి కేబుల్ ఆపరేటర్ కుటుంబానికి అండగా నిలవడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సీ నెట్‌వర్క్ ఇన్‌చార్జి చల్లగొండ నరేంద్ర రావు, చుంచు వీరేశం, కట్టంగూరి సచిన్ రెడ్డి, దూలం అంజి గౌడ్, నరగోని విశ్వనాథ్ గౌడ్, వొద్ది రవీందర్, అరెల్లి సురేష్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక ప్రాంతాలకు చెందిన పలువురు కేబుల్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా కుప్పకూలింది..

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో వరుసగా జరుగుతున్న హత్యలు, దోపిడీలు, చోరీలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయని, జిల్లా పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గురువారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటీవల కరీంనగర్ భగత్‌నగర్‌లో దుండగులు కుటుంబ సభ్యులను ఆయుధాలతో బెదిరించి, తాళ్లతో బంధించి 72 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ. 21 లక్షల నగదుతో పాటు రెండు మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లను దోచుకెళ్లడం, అంతకుముందు పీఎంజే జ్యువెలరీ దోపిడీ, హుజూరాబాద్‌లో మామిండ్లవాడ మహిళ హత్య, మెడికల్ షాప్ ఎదుట బైక్ చోరీ, నిర్వాణ హోటల్, అన్నపూర్ణ థియేటర్ పరిసరాల్లో వరుస దొంగతనాలు, అలుగునూరు వద్ద అడ్వకేట్‌పై హత్యాయత్నం వంటి ఘటనలు పోలీసుల వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మీరు నేరాలను అరికట్టడానికా? లేక ఘటనలు జరిగిన తర్వాత మీడియా సమావేశాలు పెట్టడానికా? అంటూ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంచలన కేసుల్లో ఇప్పటికీ ప్రధాన నిందితులను అరెస్ట్ చేయలేకపోవడం, అసలు నేరస్తులను పట్టుకునే బదులు కేసులను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేరస్తులకు భయం లేకుండా పోయిందని, రాజకీయ ఒత్తిళ్లతో పోలీస్ వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు. హుజూరాబాద్ ప్రజల ప్రాణాలు, ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాలని, ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి పెండింగ్ కేసులను వెంటనే ఛేదించాలని, నేరస్తులను కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. లేని యడల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, ప్రతి నేరానికి ప్రభుత్వం, పోలీసు శాఖే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.



గ్రామాలభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.....

(బస్ సర్వీస్ ప్రారంభోత్సవం)లో .... నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్.

వీణవంక, ప్రభాత వార్త

వీణవంక మండలము లో నీ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారీగా కృషిచేస్తుందని నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. జమ్మికుంట నుండి వీనవంక మండలములో నీ వయా బొంతుపల్లి ద్వారా గద్దపాక వరకు వెళ్ళి అదే బస్ తిరిగి జమ్మికుంట వరకు గ్ర గతములో నడిచి నిలిచిపోయిన సర్వీసును బొంతుపల్లి,ఘనముక్కుల సర్పంచులు బావు సంపత్ ,గాజుల శంకర్లు హుజురాబాద్ డిపో మేనేజర్ తిరిగి నడిపించాలని కోరగా గురువారం మేనేజర్ పంపించగా,బొంతుపల్లి



గ్రామములో బస్ సర్వీస్ ను ప్రారంభించేందుకు గ్రామ సర్పంచ్ సంపత్ ఏర్పాటు చేయగా,దీనిని ముఖ్య అతిథిగా హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ హాజరై బొంతుపల్లి, గద్దపాక సర్పంచ్ లు,కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించామన్నారు.అంతేకాకుండా , ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.మహిళా శక్తి ద్వారా మహిళలకు ప్రయోజనం చేకూరే పనులు చేస్తున్నామన్నారు.గ్రామాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు కృషిచేస్తానన్నారు. మహిళలంతా ఉచిత బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.దీనికి ముందు గ్రామములో 60 ఎకరాల రైతులకు ఉపయోగ పడే 8 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టు ను ప్రణవ్ ప్రారంభించారు. ఈ సర్వీసు మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం,వ్యవశాఖ మంత్రి నాగేశ్వర రావు కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్,మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,మార్కెట్ డైరెక్టర్లు సునీల్,శ్రీపతి రెడ్డి,సతీష్,రషీద్ మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య, మధుకర్,మాజీ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి,నేతలు జైపాల్ రెడ్డి,కోమల్ రెడ్డి,భావు సంపత్ తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న ఎస్ఐఆర్ దరఖాస్తులను

త్వరితగతిన పూర్తి చేయాలి... ఆర్డీవో జల కుమారి...

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ లో ఉన్న ఎస్ఐఆర్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవో జల కుమారి అన్నారు. గురువారం జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ జల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ప్రతి అర్హుడైన ఓటరుకు అవకాశం కల్పించేలా స్థానిక కౌన్సిలర్లు, బీఎల్ఓలు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆర్డీఓ సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి సమన్వయంతో జమ్మికుంట పట్టణ పరిధిలోని 30 వార్డుల కౌన్సిలర్లు బీఎల్ఓలతో కలిసి గ్రౌండ్ లెవెల్‌లో ప్రతి ఓటరును గుర్తించి, ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను వంద శాతం విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ గడ్డం సుధాకర్ రెడ్డి, ఆర్ ఐ శంకర్, కౌన్సిలర్లు చందా రాజు, కొలుగూరి సురేష్, దిడ్డి కోమల, మంద రాధ, సంబంధిత అధికారులు, బిఎల్ఓ లు పలువురు పాల్గొన్నారు.



ప్రధానితో పాటు మంత్రుల దిష్టి బొమ్మల దగ్ధం.

వీణవంక, ప్రభాత వార్త:

విద్యారంగ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా గురువారం వీణవంక మండల కేంద్రములో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో ప్రధాని నరేంద్ర మోదీ,హోమ్ మంత్రి అమిత్ షా,కేంద్ర విద్యా శాఖ మంత్రి



ప్రధాన్ ల దిష్టి బొమ్మల ను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ విద్యా రంగములో విద్యార్థులు ఎదుర్కొంటున్న కేంద్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు.విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని విద్యా విధానాలను అమలు చేయాలని,విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,మాజీ విండో చైర్మన్,మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి మార్కెట్ డైరెక్టర్ లు సునీల్,శ్రీపతి రెడ్డి నేతలు ఐలయ్య యాదవ్,రాజిరెడ్డి,మధుకర్ రెడ్డి,కొండల్ రెడ్డి,ఎల్లా రెడ్డి,ఉప సర్పంచ్ శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి కంట్లో కారం చల్లి మెడలో బంగారు గొలుసు అపహరన

తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన సంఘటన.

వరుస దొంగతనాలతో బెంబలెత్తుతున్న తిరుమలాయపాలెం మండల ప్రజలు

దొంగలా మజాకా అని పోలీసులకు సవాలు విసురుతున్న దొంగలు.

దొంగలను పట్టుకోవడానికి గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పోలీసుయంత్రాంగం.

తిరుమలాయపాలెం ప్రభాత వార్త జూలై 23

తిరుమలాయపాలెం మండల పరిధిలో వరుస దొంగతనాలు జరుగుతున్న తీరును చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం పిండిప్రోలు గ్రామంలో వృద్ధురాలు అయిన మహిళ చెన్న . సుగుణమ్మ ఇంట్లోకి దొంగలు వెళ్లి కంట్లో కారం చల్లి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని దోచుకెళ్లే క్రమంలో ఆమె ప్రతిఘటించగా దుండగుడు ఆమె తలపై బలమైన ఆయుధంతో కొట్టి బంగారు గొలుసుని తీసుకువెళ్లిన క్రమంలో దుండగులు కొట్టిన దెబ్బకి తలకు బలమైన గాయమై సుగుణమ్మ చనిపోయింది. ఈ హత్య ఉదంతం అంతా కూడా వారం రోజులు తిరగకుండానే మండల ప్రజలు ఈ ఘటన మరువకముందే దుండగులు పోలీసులకు మరో సవాల్ విసిరారు. అదే తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు గ్రామంలో ఆవుల భద్రయ్య, అతని భార్య శకుంతల 80 సంవత్సరాల వయో వృద్ధులు బుధవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో దుండగుడు మెల్లగా వచ్చి వెనుక వైపునున్న ఇనుప ఊసలతో ఉన్న తలుపు వెనకాల నుండి గడి పెట్టి ఉండగా ఆ గడిని చేతివేళ్లతో తీసి భద్రయ్య , శకుంతల నిద్రిస్తున్న బెడ్ వద్దకు వచ్చి ఇరువురిపై ముఖాన కారం చల్లి ఆవుల శకుంతల మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసును మెల్లగా తీస్తుండగా ఆమె కళ్ళు తెరిచి చూడగా ముఖం పై పడిన కారం మండుతుండడంతో చూచి చూడలేని స్థితిలో ఆమె ఉన్నప్పుడు దుండగుడు మెడలోని గొలుసును లాక్కొని మెల్లగా బయటకు వెళుతన్న విషయాన్ని గమనించిన భర్త భద్రయ్య ఎవరు ఎవరు అని గద్దించగా వచ్చిన దుండగుడు అతని ఇంటి పక్కనే పెట్టి ఉన్న బైకును తీసుకొని అక్కడినుండి పారిపోయాడని ఇంతలో భద్రయ్య లేచి దొంగ దొంగ అని అరుస్తుండగా ప్రక్కనే ఉన్న తన కూతురు ప్రక్క ఇంటి అతను వచ్చి చూడగా అప్పటికే దుండగుడు పరారైనట్లు తెలుసుకున్నారు. వచ్చిన దుండగుడు తలకి హెల్మెంట్ పెట్టుకున్నాడని చేతిలో కారం పాకెట్ ఉన్నదని, తాళ్ళం బుర్ర కూడా ఉన్నదని తెలిపాడు. అదేవిధంగా ఇదిలా ఉండగా పిండిప్రోలు గ్రామంలో హత్యకు గురైన సుగుణమ్మ ప్రతిఘటించినట్లు , ఆవుల శకుంతల కూడా ప్రతిఘటించి ఉన్నట్లయితే ఈమె కూడా సుగుణమ్మ హత్యకు ఎలా గురైందో అలాగే హత్యకు గురయ్యేదని కుటుంబ సభ్యులు వారి యొక్క రోదనను వెళ్ళబోసుకున్నారు. ఏది ఏమైనా పిండిప్రోలులో జరిగిన సంఘటన బుధవారం అర్ధరాత్రి బీరోలు లో జరిగిన సంఘటన రెండూ ఒక్కరే చేసి ఉన్నట్లుగా ఉన్నదని ప్రజలు అంటున్నారు ఇట్టి దొంగతనం జరిగిన విషయం శకుంతల బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటన జరిగిన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నేడు కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం

కారేపల్లి, జూలై 21 ప్రభాతవార్త

దసరా సందర్భంగా ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్,ఈవో కటుకూరి వెంకటయ్య తెలిపారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో గురువారం వారు



మాట్లాడుతూ.దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు, పూజసా మాగ్రి!!! అమ్మకొనే లైసెన్స్ హక్కు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.11 రోజుల పాటు కాలపరిమతి గాను వేలంలో పాల్గనువారు లక్ష రూ.ప్రథమ ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గనాలన్నారు. హెచ్చుపోటదారులకు 7లైసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుం దన్నారు. .బహిరంగవేలములో లైసెన్స్ హక్కులో పాల్గొనువారు వేలము యొక్క ధరావత్తు నగదు రూపేణ చెల్లించి పాల్గొనవలెను. ఫోన్ పేలు చెల్లనేరవు. బహిరంగవేలములో పాల్గోన దలచినవారు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ తప్పని సరిగా ఇవ్వాలన్నారు. బహిరంగ వేలంపాట లైసెన్స్ హక్కు కాలపరిమితి 15102026 గురువారం నుండి 25102026 ఆదివారం వరకు 11 రోజులు మాత్రమే అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

23 కిలోల గంజాయి స్వాధీనంఐదుగురు అరెస్ట్..

కల్లూరు, జూలై 23, ప్రభాతవార్త

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ హరిత సిబ్బందితో కలిసి నిర్వహించిన పెట్రోలింగ్‌లో కాశ్మీర్ శివాలయం సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 12 ప్యాకెట్లలో గంజాయి లభ్యమైంది. మరో ఇద్దరు నిందితులు ద్విచక్ర వాహనాలను అక్కడే వదిలి పరారయ్యారు. ఈ ఐదుగురు సభ్యుల ముఠాను కల్లూరు పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.11.55 లక్షల



విలువైన 23.100 కిలోల ఎండు గంజాయి, ఒక ఆటోరిక్షా, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.5 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఏసీపీ వసుందరా యాదవ్ తెలిపారు. ప్రాథమిక విచారణలో ఒడిశాలోని మల్కనగిరి జిల్లా నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి పాల్వంచ, కొత్తగూడెం, హైదరాబాద్ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ అన్వర్ తన బంధువులు, ఇతర సహచరులతో కలిసి గంజాయి రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తులి రంగయ్య, కల్లూరు ఎస్ఐ డి. హరితతో పాటు పోలీసు సిబ్బందిని ఏసీపీ వసుంధర యాదవ్ అభినందించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచి తగిన పారితోషికం అందజేస్తామని ఏసీపీ వసుందరా యాదవ్ హెచ్చరించారు.

మణుగూరులో పోలీస్ నాకాబందీ..

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23:

మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం మణుగూరు పట్టణంలో నాకాబందీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 66 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక టాటా మ్యాజిక్, రెండు ట్రాలీలు, రెండు ట్రాక్టర్లు.. మొత్తం 74 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు, హెల్మెట్ కలిగి ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి, సీఐ పాటి సిఐ నాగబాబు, ఎస్సైలు నగేష్ కుమార్, రాహుఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

